# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
22-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 269

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ముందు అసెంబ్లీకి రండి

- కృష్ణా, గోదావరి జలాలపై సభలో చర్చకు సిద్ధమా?
- సభకు వస్తే గౌరవంగా చూసుకునే బాధ్యత నాది..
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్
- కృష్ణా జలాల్లో 36 చాలని సంతకం చేసింది కేసీఆరే
- అందుకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- ఏపీలోని పట్టిసీమ ప్రాజెక్టును పొగిడింది కేసీఆరే
- ఆయన సభలు పెట్టిన చోటల్లా ఆ వీడియోలు ప్రదర్శిస్తాం
- మీడియాతో ఇష్టాగోష్టిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: 'కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగింది. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం), తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలు అని సంతకం పెట్టింది కేసీఆరే.

## దేశ వ్యతిరేకి!

- కాంగ్రెస్‌పై మోదీ నిప్పులు
- అధికారమే ఆ పార్టీ ఏకైక లక్ష్యం
- చొరబాటుదారులు అసోంలో స్థిరపడేందుకు అండదండలు
- నామ్ రూప్ సభలో ప్రధాని
- భారీ ఎరువుల ప్లాంట్ ప్రారంభం
- రెండు రోజుల పర్యటనకు తెర



2లో

## తెలుగు రాష్ట్రాల్లో బెంబేలెత్తిస్తున్న చలి..

- తెలుగు రాష్ట్రాల్లో దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు..
- ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్న ప్రజలు..
- తెలుగు రాష్ట్రాల్లో 10 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదు..



## పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలి..

నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ నిర్వహణ మెరుగుపడింది..

పార్టీ కార్యక్రమాల అమలుతీరును నిరంతరం పర్యవేక్షించాలి..


టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లతో సమావేశంలో మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం

అందరికీ పార్టీనే సుప్రీం.. పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని మంత్రి నారా లోకేష్ టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లను ఆదేశించారు. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లతో మంత్రి సమావేశం


## ప్రభుత్వాన్ని ఎండగడదాం

- ఉద్యమ కార్యాచరణపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశా నిర్దేశం
- పార్టీ సంస్థాగత నిర్మాణంపైనా పలు సూచనలు
- 'పాలమూరు'కు జరుగుతున్న అన్యాయంపై ప్రధానికి లేఖ రాయాలని నిర్ణయం
- చేవెళ్ల, మల్లేపల్లితో పాటు మహబూబ్‌నగర్‌లో ఏదో ఒకచోట సభ

2లో

# దేశ వ్యతిరేకి!



నామ్ రూప్: ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి నిప్పులు చెరిగారు. దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో ఆ పార్టీ తలమునకలుగా ఉందని మండిపడ్డారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ చొరబాటుదారులు అసోంలో స్థిరపడేందుకు అన్నివిధాలా సాయం చేస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. 'అందుకే ఓటర్ల జాబితా సవరణను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఓటు బ్యాంకు తప్ప దానికి మరేమీ పట్టదు. ఎలాగైనా అధికారాన్ని ఒడిసిపట్టడమే ఆ పార్టీ ఏకైక లక్ష్యం' అని ఎద్దేవా చేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలున్న అసోంలో దిబ్రుగడ్ జిల్లాలోని నామ్ రూప్ లో రూ.10,601 కోట్లతో నిర్మించిన భారీ ఎరువుల కర్మాగారాన్ని ఆదివారం ప్రధాని ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ ను దునుమాడారు. "ఆ రాష్ట్రంపై దానిది ఎప్పుడూ సవతి ప్రేమే. అస్సామీల అస్తిత్వం, సంస్కృతి, ప్రతిష్ఠ కాంగ్రెస్‌కు ఏనాడూ పట్టలేదు. వాటి పరిరక్షణకు పాటుపడుతున్నది బీజేపీ మాత్రమే. కాంగ్రెస్ అనే విషం బారినుంచి అస్సాంను కాపాడాల్సిన అవసరముంది . ఈ విషయంలో బీజేపీ ఒక కవచంలా నిలుస్తుంది' అన్నారు. రాష్ట్రంలో దశాబ్దాల హింసాకాండకు శాశ్వతంగా తెర దించేందుకు బీజేపీ ఎంతో కృషి చేస్తోందన్నారు. నాటి అహోం రాజా వంశ పాలనలో ఉన్నంత శక్తిమంతంగా అసోంను తీర్చిదిద్ది తీరుతామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని మోదీ చెప్పారు. దేశానికి కాంగ్రెస్ ఎన్ని ద్రోహాలు చేసిందో లెక్కే లేదని మోదీ అన్నారు. దాంతో, 12 ఏళ్లుగా తమ సర్కారు ఎంతగా సరిచేస్తున్నా, ఇంకా చక్కదిద్దాల్సిన తప్పిదాలు ఎన్నో ఉన్నాయని చెప్పుకొచ్చారు. 'అసోం ఆణిముత్యం భూపేన్ హజారికాకు భారతరత్న ప్రకటిస్తే బాహాటంగా వ్యతిరేకించిన చరిత్ర కాంగ్రెస్ ది! 'ఆడిపాడే వారికి మోదీ భారతరత్న ఇస్తున్నాడు' అంటూ ఎద్దేవా చేసి అస్సామీల మనసులకు తీరని గాయం చేసింది' అని మండిపడ్డారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ విభాగం ఏర్పాటు చేసినా వ్యతిరేకించిన కాంగ్రెస్ ను ఏమనాలో కూడా అర్థం కావడం లేదన్నారు. పారిశ్రామికీకరణ, కనెక్టివిటీ అస్సాం కలలు క్రమంగా సా చేస్తున్నాయంటూ హర్షం వెలిబుచ్చారు. సభకు మహిళలు భారీగా తరలిరావడం హర్షణీయమని మోదీ అన్నారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో తాను భేటీ అయినపుడు ఆయనకు అసోం బ్లాక్ టీ పొడి కానుకగా ఇచ్చినట్టు గుర్తు చేశారు. ప్రధాని మోదీ ఆదివారం ఉదయం అసోంలో బ్రహ్మపుత్రా నదిలో బోటు షికారు చేశారు. వినూత్నంగా క్రూయిజ్ షిప్ లో విద్యార్థులతో గంటపాటు పరీక్షా పే చర్చా కార్యక్రమం జరిపారు. పలు స్కూళ్లకు చెందిన 25 మంది స్టూడెంట్లు ఇందులో పాల్గొన్నారు. అంతకుముందు గువాహ తిలో అసోం ఆందోళన అమర వీరుల స్తూపం వద్ద మోదీ ఘనంగా నివాళులు అర్పించారు. అసోంలోకి అక్రమ చొరబాట్లను వ్యతిరేకిస్తూ చేపట్టిన స్వహిద్ సమరక్ ఉద్యమంలో 860 మందికి పైగా అసువులు బాశారు. ఇందుకు గుర్తు నిర్మించిన స్వహిద్ సమరక్ క్షేత్ర వద్ద వెలిగే నిత్య ప్రమిదకు మోదీ ప్రణమిల్లారు. ఆయన రెండు రోజుల అసోం పర్యటన ఆదివారంతో ముగిసింది.

# తెలుగు రాష్ట్రాల్లో బెంబేలెత్తిస్తున్న చలి..



ఒండు తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ఇళ్ల నుంచి జనం బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో లేని విధంగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. కేవలం ఉదయం పూట మాత్రమే కాదు.. రాత్రి సమయాల్లో కూడా అదే పరిస్థితి కొనసాగుతుంది. తెలంగాణ వ్యాప్తంగా 4.5 నుంచి 11.2 డిగ్రీల సెల్సియస్ మధ్య అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. సంగారెడ్డిలో అతి తక్కువ ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. 10 ఏళ్ల రికార్డు స్థాయిలో చలి ప్రజలను బెంబేలెత్తిస్తోంది. అయితే, ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ లో కూడా గడ్డ కట్టించే చలి ఉంటుంది. ఖమ్మం, వనపర్తి, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట్ మినహా మిగిలిన జిల్లాల్లో 10 డిగ్రీల లోపు, హైదరాబాద్‌లో 10 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 5.4, మెదక్‌లో 5.4, వికారాబాద్‌లో 8. 2 ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ప్రతి చోటా సాధారణం కంటే అతి తక్కువ సెల్సియస్ నమోదు అవుతున్నాయి. రాబోయే రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆది, సోమవారాల్లో చలి తీవ్రత అధికంగా ఉండబోతుందని హెచ్చరించారు. ఇక, ఆంధ్రప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యల్పంగా 5 డిగ్రీల లోపు సెల్సియస్ నమోదు అవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంత ప్రజలు చలి తీవ్రతను ఎదుర్కొంటున్నారు.

# ఓటమిని అంగీకరించని వ్యక్తి వాజ్ పేయ్..

అటల్ మోదీ సుపరిపాలన యాత్ర రాజమహేంద్రవరానికి చేరుకుంది. ఈ యాత్ర సభలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ.. అటల్ జి ఒక స్ఫూర్తి దాత అభివృద్ధి ప్రధాత అని, అసమాన్య నాయకుడు అని కొనియాడారు. 6 సంవత్సరాలు ప్రతి పక్షంలో ఉన్నారని తెలిపారు. సమాజంలో ఉన్న ప్రజల కష్టాలని కవితా రుపంలో అద్భుతంగా పార్లమెంట్ లో కనబరిచారన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేలా తనదైన శైలిలో మాట్లాడేవారు. ఆరోజు వేసిన పునాదుల కారణంగా 21 రాష్ట్రాల్లో యన్డీఏ నేడు అధికారంలో ఉందని తెలిపారు. కనెక్టవిటీ రెవెల్యూషన్ ని తీసుకొచ్చారు.. ఐటీ, టెలికం, జాతీయ రహదారులు కనెక్టివిటీతో పాటు, పొలిటికల్ కనెక్టివిటీ కూడా ఆయన ప్రారంభించారన్నారు. ఓటమిని అంగీకరించని వ్యక్తి వాజ్ పేయ్ అని వెల్లడించారు. కాలం రాసిన గీతను చెరిపేసి కొత్త చరిత్ర రాస్తానని చెప్పి రాశారన్నారు. దేశ ప్రజలకి, దేశ రైతంగానికి ఎంతో మేలు చేసిన గొప్ప వ్యక్తి అటల్ జి అని కితాబిచ్చారు. ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ కళాశాలలని 7రాష్ట్రాలలో నిర్మించేలా చేశారు. దేశమంతా రహదారులు నిర్మిస్తే నేడు మరింత విస్తరించేలా వాటిని మోడీ నిర్మాణాలు చేపట్టారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. మెట్రో స్థాయి నుంచి వందే భారత్ వరకు అభివృద్ధి చెందింది.. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారంతో నేడు ఆంధ్రప్రదేశ్ లో మెట్రో రైలు నిర్మాణం జరగబోతుందని తెలిపారు. టెలికామ్ సంస్కరణలు, డిజిటల్ రెవెల్యూషన్ తీసుకొచ్చారని తెలిపారు. వందేభారత్ నుంచి బుల్లెట్ ట్రైన్లను మోడీ నడుపుతున్నారని అన్నారు. విద్యా వ్యవస్థలో వాజ్ పేయ్ మార్పులు తెస్తే.. మోడీ.. అనేక యూనివర్సీలను తెచ్చారని ప్రశంసించారు. వాజ్ పేయ్ జాతీయ రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుడితే.. నేడు మోడీ ఎక్స్ ప్రెస్ రోడ్లు నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. నిర్మాణాత్మక చర్యల కారణంగా దేశం ఆర్దికాభివృద్ధిలో నాలుగో స్థానికి తెచ్చారని వెల్లడించారు. 2047 నాటికి మొదటి స్థానానికి దేశం వచ్చే దిశగా మోడీ పాలన సాగుతుందన్నారు. 2014 లో చంద్రబాబు మోడీ సారధ్యంలో ఏపీ అభివృద్ధి చెందిందన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం రాక్షస పాలనతో రాష్ట్రం వెనక్కి వెళ్లిందని మండిపడ్డారు. మళ్లీ కూటమి పాలనలో మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని తెలిపారు. విశాఖ, కోస్తా, రాయలసీమల్లో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు.

# పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలి..

(మొదటి పేజీ తరువాయి)

అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఆయా నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ నిర్వహణ మెరుగుపడింది. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేలా జోనల్ కోఆర్డినేటర్లు చొరవ చూపాలి అన్నారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల అమలు తీరును క్షేత్రస్థాయిలో జోనల్ కోఆర్డినేటర్లు పర్యవేక్షించాలి. ఏమైనా లోటు పాట్లు ఉంటే పార్టీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్ లో ఉన్న అనుబంధ కమిటీల నియామకాలను త్వరితగతిన పూర్తిచేయాలి.. మిగిలిన సంస్థాగత కమిటీల నియామకం కూడా పూర్తి చేయాలని నారా లోకేష్ ఆదేశించారు. ఇక, నియోజకవర్గాల్లో జరిగే గ్రీవెన్స్ లలో సమస్యలు ఎంత వరకు పరిష్కారం అవుతున్నాయని మంత్రి లోకేష్ అడిగారు. కోఆర్డినేటర్లు దీనికి సంబంధించిన నివేదికను తయారు చేయాలని సూచించారు. డీడీఆర్సీ సమావేశం జరిగే రోజే ఇంఛార్జ్ మంత్రి ఆధ్వర్యంలో పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరుపుకోవాలని తెలిపారు. ప్రతి జిల్లాలో పార్టీ కార్యాలయ నిర్మాణం గురించి ఇంఛార్జి మంత్రితో కలిపి కోఆర్డినేటర్లు చర్చించాలని చెప్పారు. పెండింగ్ లో ఉన్న పార్టీ కమిటీలపై దృష్టి పెట్టాలి.. మిగిలిన నామినేటెడ్ పదవులకు అర్హులైన అభ్యర్థుల జాబితాను రెడీ చేయాలి.. గత ప్రభుత్వ హయాంలో అకారణంగా మన కార్యకర్తలపై నాయకులపై కేసులు పెట్టారు..

# ముందు అసెంబ్లీకి రండి

(మొదటి పేజీ తరువాయి)

ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు–రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది? ఎవరేం చేశారు? అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతాం. కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం. ఒక్కో అంశంపై రెండేసి రోజులు చర్చకు సిద్ధమన్నా సరే' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని అన్నారు. సభలో ఆయన గౌరవానికి భంగం కలగకుండా చూసుకునే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళ్లు–నిజాలపై చర్చిద్దామని సూచించారు. 'కేసీఆర్ సభకు రాకుంటే ఆయన చెంచాలతో చ ర్చించాలా? వారికేం తెలుసు' అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం తన నివాసంలో విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... అసెంబ్లీ ఎన్నికలు అయిన రెండేళ్ల తర్వాత, పార్లమెంటులో గుండుసున్నా అయ్యాక, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓడిపోయాక, పంచాయతీ ఎన్నికల్లో పత్తా లేకుండా పోయాక అయినా కేసీఆర్ బయటికొచ్చారు.. సంతోషం. ప్రజల తీర్పుల తర్వాత అయినా ఆయన మారారేమో అనుకున్నా. కానీ రెట్టించిన ఉత్సాహంతో అబద్ధాలు చెప్పారు. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజల జ్ఞాపకశక్తి మీద నమ్మకం లేదేమో కానీ.. నాకు ఉంది. అందుకే కేసీఆర్ చేసిన పాపాలు, ఘోరాలకు ప్రజలు ఎప్పటికప్పుడు ఎన్నికల్లో తీర్పులు ఇస్తూనే ఉన్నారు. కరడుగట్టిన నేరగాడు అయినా కొంత మారతాడు. కానీ, కేసీఆర్ మాత్రం జంకులేకుండా రంకు మాటలు మాట్లాడుతూనే ఉన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 36 శాతం వాటా చాలని శాశ్వతంగా రాసిచ్చేసిందే కేసీఆర్. ఇది దాచిపెట్టి ప్రజలను తప్పుదారి పట్టించే మాటలు మాట్లాడుతున్నారు. మేం వచ్చాకే కృష్ణా జలాల్లో సగం వాటా కావాలని కొట్లాడుతున్నాం. కర్ణాటక నుంచి కృష్ణా నీళ్లు తెలంగాణలోకి ప్రవేశించగానే జూరాల నుంచే ఆ నీటిని ఒడిసిపట్టాలి. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకోవాలి. కానీ కేసీఆర్ నీరంతా రాయలసీమకు వెళ్లాక అక్కడి నుంచి తెలంగాణకు తీసుకునేలా ఒప్పుకున్నారు. మూతి దగ్గర నుంచి తీసుకోవాల్సింది తోక దగ్గర పెట్టారు. పైపులు, కాంట్రాక్టుల్లో కమీషన్ల కోసం తెలంగాణ ప్రయోజనాలను అమ్మేశారు. పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, మల్యాల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలను పొగిడిందే కేసీఆర్. ఏపీ జలదోపిడీకి దోహదం చేసిందే ఆయన. పదేళ్లలో రూ.2 లక్షల కోట్లు సాగునీటి రంగంపై ఖర్చు చేశామన్నారు. ఇందులో రూ.1.80 లక్షల కోట్ల బిల్లులు ఇచ్చామన్నారు. కానీ, కృష్ణా నదిపై ఉన్న భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు–రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్–నారాయణపేట ప్రాజెక్టుల్లో ఒక్కటైనా పూర్తిచేశారా? ప్రాజెక్టుల డబ్బులొచ్చే న ల్లా నీ ఇంట్లో ఇప్పుకున్నారు నగదంతా నీ ఇంటికి వచ్చింది. సంగెంబండ ప్రాజెక్టుకు అడ్డంగా ఉన్న బండను పగలగొట్టేందుకు కూడా డబ్బులివ్వలేదు. మేం వచ్చాక నిధులిచ్చాం. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకునాడు తాము 90 టీఎంసీల నీళ్లు అడిగితే.. ఇప్పుడు 45 టీఎంసీలకే ఒప్పుకున్నారని కేసీఆర్ ఆరోపించారు. ఆయన అసలు నికరజలాలు అడగ నే లేదు. కృష్ణా నది నికర జలాల్లో 36 శాతానికి ఒప్పుకోకుండా వాటా పెంచుకుని... అందులోనే ఆ నీటిని అడిగి ఉండొచ్చు కదా! కానీ, 45 టీఎంసీలు మైనర్ ఇరిగేషన్ కింద (నికర జలాలు) అడిగారు. మరో 45 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి నుంచి కృష్ణా నదికి పట్టిసీమ ద్వారా నీటిని తరలించినందుకు.. అందులో కూడా వాటాగా అని చూపించారు.

# ప్రభుత్వాన్ని ఎండగడదాం



సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ భవన్‌కు వచ్చిన బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. నందినగర్ నివాసం నుంచి ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ఆయన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటినుంచి రాత్రి ఏడున్నరకు ఆయన తిరిగి వెళ్లేంత వరకు అక్కడ ఉత్సాహపూరిత సందడి వాతావరణం నెలకొంది. కాగా కేసీఆర్ అధ్యక్షతన జరిగిన కీలక సమావేశంలో సుమారు 450 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ఎండగట్టేలా బీఆర్ఎస్ ఉద్యమ కార్యాచరణ చేపట్టడంతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంపై కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ.. ఈ మూడు జిల్లాల్లో బహిరంగ సభల నిర్వహణ, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో దశల వారీగా చేపట్టాల్సిన ఆందోళన కార్యక్రమాల తీరును వివరించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, నల్లగొండ జిల్లా మల్లేపల్లితో పాటు మహబూబ్‌నగర్ జిల్లాలో ఏదో ఒక చోట బహిరంగ సభ నిర్వహించాలనే అభిప్రాయం వ్యక్తమైంది. తొలుత మహబూబ్‌నగర్ జిల్లాలో సభను నిర్వహించేందుకు ఒకటి రెండు రోజుల్లో జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ అవుతారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు మహబూబ్‌నగర్ సభను సంక్రాంతి లోపు నిర్వహించాలని నేతలు అభిప్రాయపడ్డారు. 'పాలమూరు'కు జరుగుతున్న అన్యాయంపై ప్రధాని మోదీకి లేఖ రాయాలని నిర్ణయించారు. పార్టీ సభ్యత్వ నమోదును ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో చేయాలనే అంశంపై పార్టీ నేతల నుంచి కేసీఆర్ అభిప్రాయాలు కోరారు. రెండు విధానాల్లో సభ్యత్వ నమోదు చేయాలని, సభ్యత్వ నమోదుకు ఇన్‌చార్జిలను నియమించాలనే అభిప్రాయం వ్యక్తమైంది. అయితే పార్టీ సభ్యత్వ నమోదు పేరిట డంబాచారాలకు పోకుండా పార్టీ పట్ల నిబద్ధత ఉండే వారికే సభ్యత్వం ఇవ్వాలని కేసీఆర్ సూచించారు. దీనికి సంబంధించిన పూర్తి షెడ్యూలును సంక్రాంతి తర్వాత ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.






# చేసిన తప్పును కప్పిపెడుతూ.. కులాల మధ్య చిచ్చు

- ఇందుర్తి-మేటి చందాపురం గౌడ కులస్తులు బిఆర్ఎస్ పార్టీతోనే
- స్వార్ధ రాజకీయాలతో గ్రామంలో గందరగోళం..
- ఏరుకొండ అబ్బయ్య

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తన ఓటమికి కుట్రలు పన్నిన వారే.. ఇప్పుడు కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు నీచమైన రాజకీయాలకు తెరతీశారని నల్గొండ జిల్లా, మర్రిగూడ మండలం ఇందుర్తి-మేటి చందాపురం గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఏరుకొండ అబ్బయ్య మండిపడ్డారు. శనివారం ఆయన తన మద్దతుదారులతో కలిసి మర్రిగూడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. చెరుకు లింగం గౌడ్, ఐతగోని అశోక్ గౌడ్‌లు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. తాను గౌడ కులస్తులను అవమానించానని, తీవ్ర పదజాలంతో దూషించానని లింగం గౌడ్, అశోక్ గౌడ్ చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని అబ్బయ్య స్పష్టం చేశారు. గతంలో దాదాపు ఒక సంవత్సరం క్రితం ఏదో సందర్భంలో వ్యక్తిగతంగా మాట్లాడిన పాత ఆడియోను తీసుకుని, దాన్ని ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు అన్వయిస్తూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని.. ఇది ముమ్మాటికీ తన వ్యక్తిత్వ హననం చేయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌడ కులస్తులతో తనకు అన్నదమ్ముల వంటి అనుబంధం ఉందని, కుల పెద్దలంటే తనకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీలో ఉంటూనే పార్టీ అభ్యర్థి అయిన తనకు వెన్నుపోటు పొడిచారని అబ్బయ్య ఆరోపించారు. వారి ద్రోహం వల్లే తాను కేవలం 6 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యానని గుర్తు చేశారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు గాను బీఆర్ఎస్ అధిష్ఠానం లింగం గౌడ్, అశోక్ గౌడ్‌లను పార్టీ నుండి సస్పెండ్ చేసిందని.. అది జీర్ణించుకోలేకనే ఇప్పుడు తనపై నిందలు మోపుతున్నారని దుయ్యబట్టారు. ఒకవేళ తెలియక ఏదైనా సందర్భంలో



పొరపాటుగా మాట్లాడి ఉంటే గౌడ కుల బాంధవులను క్షమించమని కోరుతున్నానని చెప్పారు. పాత ఆడియోలను రాజకీయంగా వాడుకుని లబ్ధి పొందాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇటువంటి చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే వారికి బుద్ధి చెబుతారని అబ్బయ్య అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అనంతల నరసింహ గౌడ్, అయితగోని యాదయ్యగౌడ్, అయిత గోని నరసింహ గౌడ్,అనంతల వెంకటేష్ గౌడ్, అయితగోని యాదగిరి గౌడ్,అయితగొని రాఘవేంద్ర గౌడ్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం పేద ప్రజలకు వరం

- ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- అభ్యుదయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరం లాంటిదని అభ్యుదయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి అన్నారు. మాడుగుల పట్టణ కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను ఆదివారం ముఖ్య అతిథులుగా హాజరైన అభ్యుదయ భారత్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. తొమ్మిది రోజుల పాటు మాడుగుల పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ లో కొనసాగనున్న ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను ఉద్దేశించి సూదిని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడంఅత్యంత అభినందనీయమని, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్యానికి దూరంగా ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుందని, కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నారని, అలాగే అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు కూడా అందజేస్తున్నారని తెలిపారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇప్పటికే వెల్దండ, ఆమనగల్, కల్వకుర్తి మండలాలలో విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిభిరాలు నిర్వహించి ఎంతోమంది నిరుపేదలకు విజయవంతంగా కంటి చూపును అందించారని, ఇప్పుడు మాడుగుల మండలంలో నాల్గవ క్యాంప్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని చెప్పారు. ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిని మన ప్రాంతానికి తీసుకొచ్చి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్న సుంకిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు



తెలియజేశారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... మొదటి రోజు శిబిరాన్ని దాదాపు 300 మందికి పైగా సందర్శించగా, 200 మందివరకు విజయవంతగా కంటి పరీక్షలు నిర్వహించామని, పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకుంటున్నారని, నిరుపేదలు, వృద్ధులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల గ్రామ సర్పంచ్ ముధేంటి రజిత దేవయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్ ఐక్యత ఫౌండేషన్ మండల ఇంచార్జ్ జైపాల్ రెడ్డి, సబ్యులు నాగిళ్ళ శివ, ఎరుకలి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

- పేదల ఉపాధిని దెబ్బ కొట్టేందుకు పేరు మార్పు
- అజీజ్ నగర్ నిరసనలో భీమ్ భరత్
- కాంగ్రెస్ హయాంలో జాతీయ ఉపాధి హామీతో కూలీలకు భరోసా

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 21:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరును మార్చుతూ... కేంద్ర సర్కార్ తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ కాంగ్రెస్ కన్నెర్ర చేసింది. %ఃూ×జజ% పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్ ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపాలిటీ అజీజ్ నగర్ లో మహాత్మాగాంధీ విగ్రహం ముందు %ూజజ% ఆందోళన చేపట్టింది. ఈ కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఎ ఐ సి సి సెక్రటరీ చల్ల వంశీ చంద్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్, జిల్లా ఎమ్మెల్యే లు , కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు సహా రాష్ట్ర నాయకులు హజరయ్యారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ దేశస్వాతంత్ర్య ఉద్యమం నాటి నుంచి నేటి వరకు భారతీయుల గుండెల్లో జాతిపిత పేరు చిరస్మరణీయమని చెప్పారు. %చీణూ% కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ, గాంధీజీ పేరును చరిత్ర పూటల్లో కలిపే కుట్రలు చేస్తున్నారు అని అన్నారు. గాంధీజీ పేరు ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం అంతర్జాతీయ స్థాయిలో బాపూజీని అవమాన పర్చటమేనని భీమ్ భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న , రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్య నారాయణ రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యకులు జనార్దన్ రెడ్డి,ఆగి రెడ్డి , చేవెళ్ళ నియోజక వర్గం మాజీ యూత్ కాంగ్రెస్



అధ్యకులు పెంట రెడ్డి, నియోజక వర్గం వివిధ మండలాల అధ్యక్షులు మానయ్య , వెంకటయ్య , జనార్దన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య,నర్సింలు, చేవెళ్ళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, నవాబ్ పేట మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి , మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, డివిజన్ ప్రెసిడెంట్లు, మహిళా విభాగం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సెల్, యువజన కాంగ్రెస్, %చీూఖ×% నాయకులు అజీజ్ నగర్ గ్రామ అధ్యకులు మహిపాల్ రెడ్డి , నరేందర్ , శ్రీపాల్ , దిశ్యంత్ గ్రామ నాయకులు పెద్దలు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చౌటుప్పల్.డిసెంబర్ 21. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో%అఱ% మల్లికార్జున హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి 1999-2000 బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను కళాశ్రీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లికార్జున హై స్కూల్ కరస్పాండెంట్ మారపల్లి మల్లారెడ్డి హాజరై ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ...నేటి విద్యార్థులే రేపటి పౌరులని 25 సంవత్సరాల క్రితం తమ స్కూల్లో చదివి నేడు సమాజంలో వివిధ రంగాలలో ఉన్నతంగా ఎదిగి సమాజానికి సేవలు అందించడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు అందరూ ఒకచోట చేరి తమ గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు.పూర్వ విద్యార్థులు తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మా రెడ్డి, అచ్చిరెడ్డి,మురళీధర్, యాదయ్య,పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ చారి, విజయ వర్ధన్ రెడ్డి, భీష్మ, అర్జున్ రెడ్డి, విజయ్, మల్లికార్జున్, షకీల్, లావణ్య,రాధిక, రాణి, నిషిత,పద్మజ,అనిత, స్వామి, విజయ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# బాధితుల కుటుంబాలను పరామర్శించిన గోలి శ్రీనివాస్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన కొత్తోల్ల బాలరాం, అనారోగ్యంతో చనిపోయారు. అదేవిధంగా నకినమోని రాములు అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర పుడ్ కమీషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం వారి కుటుంబాలకు పరామర్శించి, రూ. 5వేలు చొప్పున రెండు కుటుంబాలకు రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్చల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, నాయకులులో తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి హాజరైన

- వడ్డేపల్లి శ్రీశైలం సరిత దంపతులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ లో ఎమ్మెల్యే వేముల వీరేశం నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమం లో ఎం వి హెచ్ ఫౌండేషన్ చైర్మన్ వడ్డేపల్లి శ్రీశైలం సరిత దంపతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టీజేఏసీ ప్రెసిడెంట్ మలిగ లింగస్వామి, ఓయూ జెఏసి కన్వీనర్ మలిగ కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబి చర్చిలో ఉమెన్స్ క్రిస్మస్ వేడుకలు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని ఎంబి వర్కంటిన్ మెమోరియల్ చర్చి లో మహిళ క్రిస్మస్ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఏసుక్రీస్తును స్తుతిస్తూ కీర్తనలు ఆలపించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం దైవ సేవకులు రెవరెండ్ పాస్టర్ జేబీ రాజు జ్యోతి లను మరియు ఎంబి చర్చ్ చైర్మన్ జోహాన్న విల్సన్ లను స్త్రీలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శోభ, కవిత, సుభాషిని, పద్మ టీచర్, స్వరాజ్యం, శ్యామల, వసంత వైదూర్య, సుగుణ, బాలమణి, శార, శశికళ, పద్మ, యశోద, రాధా ఇంద్ర, మమత, బేబీ, కర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, వ్యాపారవేత్త పవన్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు మల్కాజిగిరి లో స్నేహితుల మధ్య ఘనంగా నిర్వహించారు. మొదట స్నేహితుల మధ్యలో కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా పవన్ మాట్లాడుతూ స్నేహితుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ వేడుకలలో బి కే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీ కృష్ణ యాదవ్, అంజి యాదవ్, అనంత్ యాదవ్, సూర్య ప్రకాష్, రాజేష్ చారి, అశోక్, నవీన్, పోగు నర్సింగ్, సెభాస్టియన్, ప్రకాష్, జోసెఫ్, బంటీ,సాయి, సన్నీ పాల్గొన్నారు.



# అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఆర్డీవో శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్.డిసెంబర్ 21. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ శ్రీ అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి స్వామి చౌటుప్పల ఆలయంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమాన్ని గురుస్వామి బొబ్బిళ్ల మురళి గురుస్వామిచే శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి పంచామృత అభిషకాలు, దేవాలయ మహాపడి మెట్లకు పడి వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించనారు. ఈ సందర్భంగా మురళీ గురుస్వామి మాట్లాడుతూ... ఉన్నత పదవిలో ఉండి అయ్యప్ప దీక్షలో నేను అనే పదాన్ని వీడి ఏ అరమరికలు లేకుండా సాదాసీదా అయ్యప్ప భక్తుడిగా స్వామి మాల దరించి అయ్యప్ప భక్తిలో లీనమై భక్తి భావంతో ఆర్టీవో వేల్మ శేఖర్ రెడ్డి స్వామి అత్యంత భక్తి నిష్టలతో ఈ పూజ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. దేవాలయంలో పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని,తాను అయ్యప్ప దీక్ష తీసుకోవడం ఇది రెండవసారి అని అయ్యప్ప మాల వేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆర్డీవో వి శేఖర్ రెడ్డి స్వామి తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమంలో చౌటుప్పల్ తహసిల్దార్ వీరాబాయి, సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, తూర్పాటి శంకర్, గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము గౌడ్, వెలుగుబెల్లి అనిల్ కుమార్, పెద్ద గోని రమేష్ గౌడ్, బోరేం రాజశేఖర్ రెడ్డి, గుత్తికొండ సుధీర్, మోపర్తి దేగేశ్వరరావు, బోరేం కిలారి రమణ,సుక్క సుదర్శన్, బోడిగె బాలకృష్ణ గౌడ్, బాలగోని మల్లేశం గౌడ్,పల్సం రాజేష్ గౌడ్, బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి, బొడ్డు రాజేందర్ గౌడ్, చోల్లేటి పాండురంగ చారి, జిట్ట శివకృష్ణ,మాదాని సంపత్ కుమార్,దోర్నాల పాండు, దొడ్డి అఖిల్, అనుమరాజు, రాజశేఖర్, ఉప్పునూతల,గణేష్, తేజస్వార్, ఉప్పు దుర్గాసాయి, ఇమ్మడి ఈశ్వర్,సింగిరికొండ మనీష్,అప్పడి శ్రీను, మంద విజయ్ రెడ్డి,అప్పడి రమణ తదితరులు పాల్గొన్నారు.



# పి ఎస్ ఎస్ ఎమ్ ఆధ్వర్యంలో...

## ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా.. పాల్గొన్న వేలాదిమంది ధ్యానులు

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన పత్రీజీ ధ్యాన మహాయాగం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామం కైలాసపురిలోని మహేశ్వర మహాపిరమిడ్ లో పీ ఎస్ ఎస్ ఎం ఆధ్వర్యంలో పత్రీజీ ధ్యాన మహాయాగం- 4 ఆదివారం అంగరంగంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ దాట్ల హన్మంతరాజు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, మాజీ సీబీఐ డైరెక్టర్ కార్తికేయన్, ఫౌండర్ బుద్ధ సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ పి.చంద్రశేఖర్, మహేశ్వర మహాపిరమిడ్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం తమ సందేశాలను విన్పించారు. ఈ సందర్భంగా ధ్యానం, శాకాహారం, పిరమిడ్ జగత్ కోసం బ్రహ్మర్షి పత్రీజీ చేసిన సేవలను కొనియాడారు. అలాగే పత్రీజీ ధ్యాన మహాయాగం- 4 కార్యక్రమం అధ్భుతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. పత్రీజీ ధ్యాన మహాయాగం- 4 లో మొదటి రోజు సంగీత నాధ ధ్యానం ధ్యానులకు చక్కటి అనుభూతిని కల్గించింది. ఆదివారం ఉదయం జరిగిన సంగీత నాధ ధ్యానంలో పెద్ద సంఖ్యలో పిరమిడ్ మాస్టర్లు, ధ్యానులు పాల్గొని ఎంతో శ్రద్ధగా మూడు గుంటల పాటు ధ్యానం చేసారు. ఈ సందర్భంగా ఎంతో ఆనందానుభూతులకు లోనయ్యారు. పత్రీజీ శక్తి స్థల్ శ్రీ సరస్వతి సభా ప్రాంగణంలో ప్రతీజీ ధ్యాన మహాయాగం విజయవంతంగా జరుగుతోంది. కార్యక్రమంలో మొదటి రోజు నిర్వహించిన ప్యానల్ డిస్కెషన్ ప్రొగ్రామ్ ధ్యానులకు మంచి జ్ఞానాన్ని పంచింది. ప్యానల్ డిస్కషన్ లో జర్మన్ మాస్టర్ రమేశ్, ఫ్రాన్స్ మాస్టర్ సుధాకర్, మాస్టర్ ఇవాన్, కెనాడ మాస్టర్ సుమన్, యూఎస్ఏ మాస్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్యానం గొప్పతనం, ధ్యానం విశిష్టత, ధ్యానంతో మనిషిలో ఎలాంటి సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయి అనే విషయాల గురించి, అలాగే ధ్యాన ద్వారా తాము పొందిన ప్రయోజనాల గురించి చక్కగా వివరించారు.ఈ కార్యక్రమానికి మెంటారుగా ఫౌండర్ బుద్ధ సీఈవో క్వాంటమ్ ఫౌండేషన్ పి.చంద్రశేఖర్ వ్యవహరించారు. పత్రీజీ ధ్యాన మహాయాగంలో ఆధ్యాత్మిక వేత్తల సందేశాలు ధ్యానులకు అధ్భుతమైన జ్ఞానాన్ని అందిస్తున్నాయి.





కార్యక్రమంలో మొదటి రోజు నిర్వహించిన కార్యక్రమంలో థైయిలాండ్ కు చెందిన రాజయోగి ప్రొఫెసర్ డాక్టర్ ఇటికాన్ వాటాన పాల్గొని అధ్భుతమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా గౌతమి బుద్ధుడి బోధనల గురించి క్వాంటమ్ ఫిజిక్స్ గురించి అందరికీ అర్థమయ్యే విధంగా చక్కగా వివరించారు. అలాగే తాను ధ్యానం మొదలు పెట్టిన తర్వాత తన శరీరంలో తనలో చోటుచేసుకున్న మార్పుల గురించి వివరించి ధ్యానులకు విశేషమైన జ్ఞానాన్ని అందించారు. అనంతరం పీస్ ట్రీ ఇన్నోవేషన్స్ సొసైటీ సహ-వ్యవస్థాపకులు డాక్టర్ సుమన్ కొల్లిపార, ధ్యానం, అలాగే ధ్యానం ద్వారా పొందే ప్రయోజనాల గురించి అధ్భుతంగా వివరించారు అలాగే సూక్ష్మధ్యానం, మందస్మితం,చైతన్యం, ఆరోగ్యం అనే అంశాల గురించి చక్కగా తెలియజేసి ధ్యానులకు మంచి జ్ఞానాన్నిపంచారు.

# యోగాతో మానసిక వికాసం లభిస్తుంది

### శ్రీ సోమనాథ క్షేత్రంలో ప్రపంచ యోగా దినోత్సవం

**చౌటుప్పల్. డిసెంబర్ 21. క్రైమ్ మిర్రర్ :** ప్రతి ఒక్కరూ యోగాను ఆచరించడం వల్ల మానసిక వికాసం లభిస్తుందని సోమనాథ క్షేత్రం గౌరవ అధ్యక్షులు అప్పిడి రామిరెడ్డి తెలిపారు. ఆదివారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సోమనాథ క్షేత్రంలో యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.శ్రీ సోమనాథ మహర్షి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఆ మహర్షి ప్రవేశపెట్టిన మనోయోగ సాధన, కృతి శక్తి ప్రయోగం ప్రయోగాత్మకంగా ఆచరించారు. మనోయోగ సాధన శిక్షకులు బడుగు నరసింహ, మండలోజు సుభాష్ చారి ఆధ్వర్యంలో మనోయోగ సాధన చేయించారు. మనోయోగ నిత్యం సాధన చేసినట్లయితే శారీరక ఆరోగ్యం, మానసిక వికాసం లభిస్తుందని వారు తెలిపారు. ఈ సోమనాథ క్షేత్రంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం మనోయోగ సాధన ప్రకృతి శక్తి ప్రయోగంలో శిక్షణ ఇస్తున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సోమనాథ క్షేత్రం గౌరవాధ్యక్షుడు అప్పిడి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, సహాయ కార్యదర్శి సిహెచ్ రవీందర్, కోశాధికారి ఊర కృష్ణమూర్తి, డాక్టర్ వేముల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ పూనెం కృష్ణ కి సన్మానం చేసిన ఆదివాసి ఉపాధ్యాయ బృందం.

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 21:** ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మరియు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో భద్రాచలం నూతన సర్పంచిగా ఎన్నికైన పూనెం కృష్ణ ని పుష్ప గుచ్ఛం అందించి సాల్వాతో సన్మానించారు. . ఈ సందర్భంగా భద్రాచలం పట్టణాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని, ప్రతి కాలనీ ఉన్న డ్రైనేజీ, మిషన్ భగీరథ, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు, రాష్ట్ర నాయకులు సోయం హనుమంతరావు, కల్లూరి బొర్రయ్య, కొమరం నాగయ్య, మర్మం వరలక్ష్మీ దేవి (ఏటిఏ రాష్ట్ర మహిళా కార్యదర్శి),తోలెం సుజాత (ఏటిఏ జిల్లా మహిళా కార్యదర్శి), కొర్స చిట్టిబాబు,సోడి రాంబాబు, మెస్సు వసంతం,వాసం ఆదినారాయణ, రేసు వెంకటేశ్వర్లు,కలం సత్యనారాయణ, పూసం బాపనయ్య,గుండి చలపతి,కుంజా రవికుమార్, మర్మం బాలకృష్ణ, లొ.సీతరామమ్మ, సత్యవతి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ లో చేరిన మాజీ బిజెపి గ్రామ అధ్యక్షుడు అండే కార్ రాంచందర్



కండువా కప్పి స్వాగతం పలికిన దశరథ్ నాయక్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండలంలోని రావిచెడ్ గ్రామ బిజెపి మాజీ అధ్యక్షుడు అండ్ కార్ రామచందర్ జి ఆదివారం బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రావిచెడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ ఒక పి సాదరంగా ఆహ్వానించారు. దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. రాబోవు జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్, ప్రియా రమేష్, శీను నాయక్, మాజీ ఎంపీపీ సువాలి పంతు, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు బాలకృష్ణ, లింగం, పవన్, కృష్ణయ్య, కుమార్, లక్ష్మణ్, చందర్ ప్రేమ్ బాబా, కిషన్, సక్రు, రాజు, శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని అజిలాపురం గ్రామానికి చెందిన, మాధగోని వెంకటేష్, నవంబర్ 8న రంగారెడ్డి జిల్లా యాచారం మండలం, మాల్ గ్రామంలో తాను నూతనంగా నిర్మిస్తున్న ఇంటివద్ద, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించాడు. మృతునికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.. మృతుడు వెంకటేష్ తో పాటు, పదవ తరగతి విద్యను అభ్యసించిన 2001-2002 యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పదవ తరగతి క్లాస్మెట్స్ అందరూ కలిసి, 74 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని, ఆదివారం అజిలాపురం గ్రామంలో కుటుంబ సభ్యులకు అందజేసారు. అనంతరం వెంకటేష్ చిత్రపటానికి, స్నేహితులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తనతో ఉన్న స్నేహబంధాన్ని తలచుకుంటూ, కన్నీరు మున్నీరుగా విలపించారు. వెంకటేష్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్బంగా మిత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతల కృష్ణయ్య, రొక్కం మధుసూదన్ రెడ్డి, వెంకట్ బాబు, పాండురంగారెడ్డి, సిద్ధపురం జంగయ్య, వల్లముల శ్రీను, నారోజు రామాచారి, రమేష్, శ్రీను, కొండల్, మహ్మద్ రజాక్(జనం సాక్షి జర్నలిస్ట్) తదితరులు పాల్గొన్నారు..

# ఎంపీ చామలను కలిసిన సర్పంచ్



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండలం వెంకేపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన యిమ్మడి జయ కుమార్ ఆదివారం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కోసం ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులకు తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్,వెంకేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట చంద్రా రెడ్డి, బాణాల వీరారెడ్డి,పవన్ రెడ్డి, పాల్వాయి పరశరాములు, పాల్వాయి వెంకన్న,పేర్ల గంగరాజు మిర్యాల వెంకన్న సాయి రెడ్డి వెంకట్ రెడ్డి ఎనగందుల సోమయ్య పాల్గొన్నారు.

# శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానం నూతన కార్యవర్గం ఎన్నిక

**చౌటుప్పల్. డిసెంబర్ 21. క్రైమ్ మిర్రర్ :**చౌటుప్పల్ లోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం నూతన కార్యవర్గం ఎన్నికను శనివారం నిర్వహించారు . దేవాలయ ధర్మకర్త,సాహితీవేత్త బడుగు శ్రీరాములు ఎన్నికల అధికారిక వ్యవహరించగా దేవస్థానంలో నిర్వహించినటువంటి ప్రత్యక్ష ఎన్నికల్లో భాగంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రకటించారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షుడిగా బడుగు జయప్రకాష్, ఉపాధ్యక్షులుగా నోముల రఘునాథ్,గోశిక బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా గోశిక బాల నరసింహ, సహాయ కార్యదర్శిలుగా గోలి శ్రీనివాస్,గోశిక చంద్రకళ, సాంస్కృతిక కార్యదర్శిగా బడుగు క్రాంతి కుమార్, కోశాధికారిగా బడుగు సుజాత, కార్యవర్గ సభ్యులుగా బాల్యం అనిల్ కుమార్,గుర్రం సంతోష్ కుమార్, కర్నాటి జనార్ధన్, ఎన్నికైనట్లు దేవస్థానం ఎన్నికల అధికారి ప్రకటించి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# బలమైన సామాజిక వేదికగా.. 'మున్నూరు కాపు సంఘం'

## ప్రధాన ఎజెండాగా మున్నూరు కాపు కులస్తుల సంక్షేమం, ఐక్యత

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి (మేడిగడ్డ..) గ్రామంలోని మున్నూరు కాపు కులస్తులు తమ సంక్షేమం, ఐక్యత కోసం తమ కుల ప్రజల హక్కులను కాపాడటానికి, వారి అభివృద్ధికి కృషి చేయడానికి గ్రామ స్థాయి 'మున్నూరు కాపు సంఘం' ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం సంఘం యొక్క కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మేడిగడ్డ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా నారం రాంబాబు తండ్రి సమ్మయ్య మరియూ నారం రాంబాబు తండ్రి చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా శెట్టి సమ్మయ్య, దాసరి నాగరాజు, సోషల్ మీడియా ఇన్చార్జ్ గా బాసాని సంతోష్, శెట్టి రాజశేఖర్, నారం శ్రీకాంత్ లుగా నిర్ణయించడం జరిగింది. దీనికి మున్నూరు కాపు ప్రజలు అందరూ కలిసి కట్టుబడి ఉంటామని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ..సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం పనిచేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తు విద్యా, ఉద్యోగ, వ్యాపార రంగాలలో మున్నూరు కాపుల ప్రగతికి తోడ్పడటం, ప్రభుత్వం నుండి తమ వాటా నిధులు, ప్రాతినిధ్యం



వంటి డిమాండ్లను తెలియజేస్తూ ముందుకు వెళ్తాము అని తెలియజేసారు.

# క్రీడాకారుల విజయాలు జిల్లాకు గర్వకారణం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 21:** క్రీడాకారులు సాధించిన పథకాలు విజయాలు జిల్లాకు గర్వకారణంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇటీవల కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన జిల్లా క్రీడాకారులను ఘనంగా అభినందించారు. పాల్వంచ మినీ స్టేడియంలో నిరంతరం సాధన చేస్తూ చాంపియన్‌షిప్ స్థాయి విజయాలు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈచాంపియన్‌షిప్‌లో ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయాలు సాధించడం ప్రత్యేకంగా హర్షణీయమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ శ్వేతతో పాటు విజయం సాధించిన విద్యార్థినులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అథ్లెటిక్స్‌లో క్రీడాకారులను శిక్షణనిచ్చి తీర్చిదిద్దుతున్న అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, సెక్రటరీ మహీధర్‌లకు కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గిరిజన విద్యార్థినుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీస్తూ వారికి సరైన మార్గనిర్దేశం అందిస్తున్న అధ్యాపకులు, అధికారుల కృషి ప్రశంసనీయమని ఆయన అన్నారు. వారి నిరంతర కృషి ఫలితంగానే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, విశ్వవిద్యాలయ స్థాయిలో క్రీడాకారులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ టెన్నిస్ రాష్ట్రస్థాయి మీట్‌లో పాల్గొన్న క్రీడాకారులను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చూపించడం



భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలకు దారితీస్తుందని అన్నారు. టెన్నిస్ సీనియర్ ప్లేయర్ అన్నం వెంకటేశ్వర్లు జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో విజయం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణమని పేర్కొంటూ కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ విజయం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, క్రీడల్లో ప్రతిభ కనబరిచే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి, విద్యార్థులు, క్రీడాకారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల సమీక్షా సమావేశం

- భవిష్యత్తు ప్రణాళిక పై విస్తృత చర్చ

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** పంచాయతీ ఎన్నికల అనంతరం ఏర్పడిన పరిస్థితులపై సమగ్రంగా చర్చించేందుకు బీఆర్ఎస్ నాయకులు కేదారి గీత మరియు శ్రీపతి బాపు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికల ప్రచారం, ఓటింగ్ సరళి, ఎదురైన సవాళ్లు, ఓటమికి కారణమైన అంశాలపై లోతైన విశ్లేషణ జరిగింది. ఈ ఎన్నికల్లో ఓటమి ఎదురైనా, ప్రజాసేవ పట్ల తమ సంకల్పం ఏమాత్రం తగ్గలేదని నాయకులు స్పష్టం చేశారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ, భవిష్యత్తులో మరింత బలంగా, సంఘటితంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశం ద్వారా పార్టీని గ్రామస్థాయిలో మరింత పటిష్టం చేయడం, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం, వచ్చే ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని నిర్ణయించారు. ఓటమి తాత్కాలికమే ప్రజలతో ఉన్న



అనుబంధం శాశ్వతం అనే నమ్మకంతో, బీఆర్ఎస్ నాయకత్వం ప్రజల మధ్యే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని ఈ సమావేశం స్పష్టమైన సందేశం ఇచ్చారు..

# కాంగ్రెస్ నాయకుల నిరసనలు అర్థరహితం

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.

**క్రైమ్ మిర్రర్, పెగడపెల్లి:** ఉపాధి హామీ పథకం పేరు మార్చినందున బిజెపి ప్రభుత్వం గాంధీని మరోసారి హత్య చేశారని గాంధీ కుటుంబాన్ని అవమానించేందుకు రాజకీయంగా సోనియాగాంధీని ఎదుర్కొనే దమ్ము ధైర్యం మోడీకి లేనందున బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని కాంగ్రెస్ నాయకులు నిరసన చేయడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు అసత్యాలు ప్రచారం చేయడం వెన్నతో పెట్టిన విద్య



అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట ఓటర్ల జాబితా సవరణ చేసే విషయంలో కూడా అసత్య ప్రచారం చేస్తుంటే ప్రజలు ఎవరు నమ్మడం లేదని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ పథకం విషయంలో కేంద్రం రాష్ట్రాలపై ఎలాంటి బారం నెట్టడం లేదని పాత విధానాన్నే కఠినంగా అమలు చేస్తూ ప్రజల డబ్బుకు జవాబుతారితనం మరియు పథకంలో జరుగుతున్న అవినీతి నిర్మూలనకు మార్పులు తీసుకువస్తే కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోవడం లేదని అన్నారు. ఉపాధి కూలీల పని దినాలను 100 రోజుల నుండి 125 దినాలకు పెంచడమే కాకుండా కూలీల వేతనాన్ని కూడా పెంచిందని అన్నారు. ఉపాధి హామీ కూలీల జీతాలు నూరు శాతం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని ఈ పథకంలో రాష్ట్రాల వాటా మెటీరియల్ ఖర్చులు 25% పరిపాలన ఖర్చులు 25% పథకం ప్రారంభం నుండే ఉన్నాయని ఇది కొత్త విధానం కాదన్నారు. గతంలో నకిలీ జాబ్ కార్డులు లక్షల సంఖ్యలో ఉన్నాయని పనికి హాజరు కాకుండా హాజరు వేసి పనికి గైర్హాజరైన వారి పేరిట హాజరైనట్లు రికార్డు చేయడం,కూలీల డబ్బుల విషయంలో కమిషన్ తీసుకొని పేదలకు పూర్తి వేతనం అందకుండా చేయడం జరిగాయని వాటికి అడ్డుకట్ట వేయడానికి ఈ పథకంలో సంస్కరణ తీసుకు వచ్చిందని అన్నారు. నూరు శాతం డిజిటలైజేషన్,ఆధార్ సీడింగ్,జియో టాగింగ్, ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ డిబిటి నిధుల వినియోగంపై కఠిన పర్యవేక్షణ,పనుల ఎంపికలో మార్పు సోషల్ ఆడిట్ లాంటివి గ్రామసభల ముందు జవాబుదారితనంగా ఉండడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేస్తే కాంగ్రెస్ నాయకులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి దిగజారుడుతనానికీ నిదర్శనమని ఆరోపించారు.

# దేవాలయ అభివృద్ధికి చేయూతనందించిన కాసర్ల సోదరులు

- 60 వేల రూపాయలతో లక్కారం దేవాలయంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి...
- దాతృత్వం చాటుకున్న కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, విజయవర్ధన్ రెడ్డి

**చౌటుప్పల్. డిసెంబర్ 21, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం, లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ నీటి సంఘం అధ్యక్షులు, వీరబ్రహ్మేంద్రస్వామి, శివాలయం, హనుమాన్ దేవాలయాల మాజీ అధ్యక్షులు కాసర్ల నర్సిరెడ్డి ఇటీవల అకాల మరణం చెందారు. స్వర్గీయ కాసర్ల నర్సిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు కాసర్ల శ్రీనివాసరెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి ,విజయవర్ధన్ రెడ్డి లు ఆదివారం లక్కారం గ్రామంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి, శివాలయం, హనుమాన్ దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం కొరకు వాటర్ ట్యాంక్ పిల్లర్, సింటాక్స్ ట్యాంక్, నీటి సంపు, ప్లంబింగ్ సమాను,అలాగే 60 వేల రూపాయలతో దేవాలయంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి ఏర్పాటుకు చేయూతనందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వారి చేతుల మీదుగా వాటర్ ట్యాంక్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... స్వర్గీయ కాసర్ల నర్సిరెడ్డి లక్కారం గ్రామానికి ఒక పెద్ద దిక్కుగా ఉండేవారని, ఎంతో మంది నిరుపేదలకు, గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఎప్పుడూ ప్రేమగా పలకరించే నర్సిరెడ్డి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు.వారి మరణం ఎప్పటికీ తీరని లోటుగా భావిస్తున్నామన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. వారి జ్ఞాపకార్థం దేవాలయ అభివృద్ధికి సహకరించిన వారి కుమారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. దేవాలయంలో వాటర్ ట్యాంక్,ప్లంబింగ్, నీటి సంపు ఏర్పాటు చేసినందుకు కాసర్ల నర్సిరెడ్డి ముగ్గురి కుమారులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,విజయవర్ధన్ రెడ్డిలకు, కుటుంబసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, పాశం సంజయ్ బాబు,దుబ్బాక శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక శశిధర్ రెడ్డి, దుబ్బాక ఆకాష్ రెడ్డి, గుండెబోయిన ఐలయ్య యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల కమిటీ అధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి ఎన్నిక

- ప్రధాన కార్యదర్శిగా ఎస్వి కిషోర్
- ట్రెజరర్ గా సానికొమ్ము చైతన్య

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 21:** భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఆదివారం భద్రాచలంలోని స్థానిక రెడ్డి భవనం నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్ అధ్యక్షతన ఎన్నికల నిర్వహణ కమిటీ అబ్రహం, మునికేశవ్ లు సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అందరూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి (జ్యోతి కాన్వెంట్ హై స్కూల్ భద్రాచలం) ,ఎస్ వి కిషోర్ (దివ్య హైస్కూల్ భద్రాచలం), ట్రెజరర్‌గా సాని కొమ్ము చైతన్య (ప్రగతి విద్యానికేతన్ సారపాక) లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాగంటి ప్రసాద్ బాబు ( ఎల్ ఎఫ్ స్కూల్ భద్రాచలం), ముఖ్య సలహాదారుగా పలివెల రవికుమార్ ( శ్రీ కోమల హైస్కూల్ భద్రాచలం) ఉపాధ్యక్షులుగా బి నాగేశ్వరరావు ( బ్రిలియంట్ హై స్కూల్ సారపాక), ఎం శశిధర్ రెడ్డి (ఎమ్మెస్సార్ పబ్లిక్ స్కూల్ సారపాక), ఆర్ గౌరీ శంకర్ ( శాంతినికేతన్ చర్ల), జాయింట్ సెక్రటరీగా ఆశిక్ లైక్ పాషా(న్యూ సెంచరీ హై స్కూల్ బూర్గంపాడు), జయ మనికంఠ( గౌతమ్ మోడల్ స్కూల్ భద్రాచలం) కార్యవర్గ సభ్యులుగా పి సురేష్ (సమత స్కూల్ భద్రాచలం), లిఖిత (సరస్వతీ విద్యాలయం తేగడ) లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్స్ గొడపర్తి రాంబాబు, కోటిరెడ్డి, శ్రీనివాస్, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బకాయి వసూళ్లకు వినూత్న ఆఫర్


- చండూరు టౌన్ లైన్ మెన్ షరీఫ్ పాషా.



**చండూరు, క్రైమ్ మిర్రర్:** మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సంబంధించి ఇంటి బకాయి బిల్లులకు మరియు దుకాణపుల బకాయి బిల్లులకు వినూత్న ఆఫర్ ప్రకటించాడు చండూరు టౌన్ లైన్ మాన్ యం.డి.షరీఫ్ పాషా. ఈ సంవత్సరం డిసెంబర్ నెల వరకు ఉన్న గృహ మరియు వాణిజ్య కరెంటు బకాయి బిల్లులు పూర్తిగా చెల్లిస్తే విద్యుత్ వినియోగదారుల అవసర నిమిత్తం వారికి ఒరిజినల్ టపారియా టెస్టర్ ఇవ్వబడుతుందని ఇట్టి అవకాశం డిసెంబర్ 30 వ తేదీ వరకే ఉంటుందని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇట్టి వినూత్న ఆఫర్ ను ప్రకటించినందుకు వినియోగదారులు ఆయనను ప్రశంసిస్తున్నారు.అలాగే ప్రతి నెల గృహ మరియు వాణిజ్య సంస్థలు గడువు తేది లోపల కరెంటు బిల్లులు చెల్లించాలని లేనిచో అపరాధ రుసుము విధించి ఎట్టి సమాచారం లేకుండా నే విద్యుత్ కనెక్షన్ ను తొలగించబడుతుందని ఆయన అన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన భువనగిరి సాయినాథ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** జాతీయస్థాయి కరాటే పోటీలలో వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన భువనగిరి సాయినాథ్ ఆదివారం హైదరాబాదులోని చందానగర్ స్టాండర్డ్ షిటీరియో కరాటే ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించినట్లు సీనియర్ కరాటే మాస్టర్ భువనగిరి ముత్యాలు ఆదివారం విలేకరులకు తెలిపారు.సాయినాథ్ నీ ఇండియా గ్రాండ్ మాస్టర్ పీ బాలరాజు అభినందించారు.




# టికెట్లకు బదులు తెల్లచీటీ మీద రాసిచ్చిన మనోజ్ టాకీస్ టికెట్ కౌంటర్..

- టికెట్ల రేట్లు అదనంగా పెంచడంతో మధ్యతరగతి, సామాన్య మానవులకు ఇబ్బందులు..
- మేనేజర్ ను వివరణ కోరగా.. మేము ఇలాగే చేస్తాము అంటున్నాడు...
- పట్టించుకోని సంబంధిత అధికారులు..
- ఎంతోమంది ని పేపరోళ్లను చూసామని సమాధానం ఇస్తున్నాడు..
- ; యేటర్ క్యాంటీన్ లో స్నాక్స్ అధిక రేట్లతో సినిమా అభిమానుల జేబులకు చిల్లు..

**దేవరకొండ టౌన్ డిసెంబర్ 21 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** సినిమా అనేది వినోదం కోసం మానసిక ఉల్లాసం కోసం ఉండాలి కానీ సగటు మనిషి జేబులకు చిల్లులు పడేలా ఉండకూడదని మధ్య తరగతి కుటుంబం మొత్తం సినిమాకి వెళ్లి చూడాలంటే అధికంగా పెంచిన టికెట్ల రేట్లు, క్యాంటీన్లో స్నాక్స్ రేట్స్ లతో ఆర్థికంగా భారం పడుతుందని సినిమా అభిమానులు అంటున్నారు దేవరకొండ పట్టణంలోని ఏషియన్ మూవీస్ వారి మనోజ్ టాకీస్ లో ఇటీవల విడుదలైన అఖండ 2 మూవీకి వచ్చిన ప్రేక్షకులకు టికెట్ రేట్లను అధికంగా పెంచి ప్రేక్షకుల కు ఆర్థిక భారం పెంచుతున్నాయని అన్నారు. అంతేకాకుండా కొన్ని సమయాల్లో టికెట్లకు బదులు టికెట్స్ ఇవ్వకుండా తెల్లచీటీ మీద టికెట్ల రేట్లు డబ్బులు సీట్ నెంబర్లు రాసిస్తున్నారని అన్నారు. ఇలా చేస్తే ఏషియన్ మూవీ సంస్థకు, డిస్ట్రిబ్యూటర్ కు కూడా ఆర్థికంగా నష్టం జరుగుతుందని అన్నారు. ఇక కొత్త సినిమా వచ్చిందంటే టికెట్ల రేట్లు అడ్డగోలుగా పెంచి ప్రేక్షకుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నాయని, ఇంత కు ముందు 110 రూపాయలు ఉన్న టికెట్ను 175 రూపాయలకు ,80 రూపాయలు ఉన్న టికెట్ను 150 రూపాయలకు పెంచి సినిమా ప్రేక్షకుల డబ్బులను దోచుకుంటున్నారని వాపోతున్నారు.మనోజ్ థియేటర్




క్యాంటీన్లో అధిక ధరలతో స్నాక్స్... ఇక థియేటర్ క్యాంటీన్లో స్నాక్స్ రేట్లను అడ్డగోలుగా పెంచి అమ్మడంతో ఇబ్బందిగా ఉందని సినిమా ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. బయట ఇరవై రూపాయలకు దొరికే పాప్కార్న్ క్యాంటీన్లో 50 రూపాయలకు అమ్ముతున్నారని, సమోసాలు, కూల్ డ్రింక్స్, మరియు వాటర్ బాటిల్స్ అన్ని ఐటమ్స్ పైన అధిక ధరలకు అమ్ముతుండడంతో సినిమా ప్రేక్షకుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నాయనే చెప్పాలి.. ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి థియేటర్లో జరిగే మోసాలను పరిశీలించి సినిమా అభిమానులకు న్యాయం చేయాలని




కోరుతున్నారు. మా ఇష్టం వచ్చినట్లు. చేస్తామంటున్న మనోజ్ టాకీస్ మేనేజర్....టికెట్ల అధిక రేట్ల విషయంపై , టికెట్లకు బదులు తెల్ల చీటీలపై రాసి ఇవ్వడం ఏంటి అని పత్రిక విలేకరి వివరణ అడగగా మనోజ్ టాకీస్ మేనేజర్ చాలా దురుసుగా సమాధానం ఇచ్చి మేము మా ఇష్టం వచ్చినట్లు చేస్తాము ఇప్పటివరకు చాలామంది న్యూస్ పేపర్ వాళ్ళను చూసాము మీ ఇష్టం వచ్చినట్లు రాసుకోండి అని సమాధానం ఇస్తున్నాడు. సినిమాకి ప్రేక్షకులు వస్తేనే థియేటర్ నడుస్తుందని విషయం మరిచి సినిమా అభిమానుల కోసం పనిచేయాల్సిన మేనేజర్ ఇలా మాట్లాడడం సబబు కాదని సినీ అభిమానులు అంటున్నారు



## సింగిల్ విండో పాలకవర్గ వీడ్కోలు సమావేశం

**చౌటుప్పల్.డిసెంబర్ 21. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని పిఏసిఎస్ పాలకవర్గ సభ్యులకు సంఘ కార్యదర్శి వై రమేష్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... పాలకవర్గం ఏర్పడిన ఐదు సంవత్సరాల 10 నెలల కాలంలో సంఘంలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. 15 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినామని తెలిపారు. పాలకవర్గం సభ్యుల సహకారంతో సుమారు 4.50కోట్ల ఆదాయాన్ని సమకూర్చామని అన్నారు. 64 లక్షల రూపాయల వ్యయంతో 750 మెట్రిక్ టన్నుల నూతన గోదాం నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. చౌటుప్పల్ లో 16 లక్షలతో ప్రహరీ గోడ, ఎస్ లింగోటం గ్రామంలో సంఘ భవనం చుట్టూ ప్రహరీ గోడకు 13 లక్షల వ్యయంతో నిర్మించినట్లు తెలిపారు. అనునిత్యం రైతులకు అందుబాటులో ఉండి ఎరువులు, విత్తనాలు అందించమన్నారు.సంఘ టర్నోవర్ 6.8 కోట్ల నుండి 16 కోట్ల పెంచామని తెలియజేశారు. అనంతరం సంఘ డైరెక్టర్లను సంఘం కార్యదర్శి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు చెన్నగొని అంజయ్య గౌడ్, సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.ద

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ దేశబోయిన బాలస్వామి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన దేశబోయిన బాలస్వామి యాదవ్ ఆదివారం భువనగిరి క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి బొకే అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భూక్య బీమా నాయక్, వలిగొండ కాంగ్రెస్ కలిసి పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ మండల నాయకులు ఎండి జానీ పాషా,పంతంగి శ్రీనివాస్,దంతూరి రవిశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రలంకరణ-జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 21(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గోసు కొండ గాలయ్య - గాల్లమ్మ దంపతుల కుమారుడు గోసుకొండ ప్రభాకర్ -మల్లిక దంపతుల కుమారులు నాగసువాన్, సుజిత్ నూతన వస్త్రాలంకరణ, కూతురు వమిక మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,10వ వార్డ్ మెంబర్ నీళ్ల అనిత శంకర్, చిలువేరు అంజయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గోసుకొండ లింగస్వామి, గడ్డం యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నూతనకల్( క్రైమ్ మిర్రర్) :** మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైయస్సార్ సిపి నాయకులు ఇమ్మారెడ్డి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్మారెడ్డి నవీన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ఏపీ సీఎం కావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ రెడ్డి మహేందర్ రెడ్డి ఫజురుల్లా అనిల్ రెడ్డి వెంకటేష్ రెడ్డి సతీష్ వేణు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం



**బాన్సువాడ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు,రాష్ట్ర యువ నాయకులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆదేశానుసారం మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఒక సాధారణ పరిపాలనా మార్పు కాదు,అది గాంధీ సిద్ధాంతాలపై దాడి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ....గ్రామీణ పేదలకు ఉపాధి హామీ అనే భావన గాంధీ ఆలోచనల నుంచే వచ్చిందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 యూపీఏ ప్రభుత్వము ఉన్నప్పుడు ఈ యొక్క మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారు అని,గాంధీ పేరును తొలిగించి బీజేపీ ప్రభుత్వం రాజకీయం చేయాలని చూస్తుందని,దిన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూది మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును యాదవదిగా పెట్టేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ఖాలేక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మొసీన్,బాన్సువాడ మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్,మాజీ ఎంపీపీ ఎజాస్,మాజీ ఏఎంసీ చైర్మన్లు నార్ల సురేష్,నర్సింలు,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్,షాది ఖానా చైర్మన్ అబ్దుల్ వహాబ్,బాన్సువాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు అఫ్రోజ్,బోర్లం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ గౌడ్,పర్వ రెడ్డి,బోర్లం గ్రామ సర్పంచ్ మన్నే రమేష్,రాజేశ్వర్ గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మన్నే చిన్న సాయిలు,జనార్ధన్ రెడ్డి,బోర్లం గ్రామ ఉప సర్పంచ్ చిన్నూర్ పెద్ద బసవయ్య,మాజీ కౌన్సిలర్లు నంద కిషోర్,రఫీ,నరసన్న చారి,మైనారిటీ నాయకులు అజీమ్,శాహాబ్,యువ నాయకులు సయ్యద్ గౌస్,అతిక్,,మన్నన్ జలీల్,నార్ల ఉదయ్,బిట్ట గంగారం,భూపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లకు హార్దిక శుభాకాంక్షలు

### మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 21(క్రైమ్ మిర్రర్):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేయబోతున్న సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా డ్రైనేజీ, త్రాగునీరు, వీధిదీపాలు, రోడ్ల వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని, గ్రామ అభివృద్ధికి అందరినీ కలుపుకోవాలని నూతన పాలకవర్గాలకు విజ్ఞప్తి చేశారు.

## లోక్ అదాలత్ ద్వారా 481 కేసులు పరిష్కారం

### -కక్షిదారులకి కుదిరిన ఒప్పందం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 481 కేసులకు పరిష్కారం లభించింది. ఆదివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సత్తయ్య లు కలిసి కోర్టు హల్ లో జాతీయ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు 112, ప్రీ లిటికేషన్ కేసులు 02, బ్యాంక్ కేసులు 09, ఇతర పిట్టి కేసులు 358 పరిష్కరించుకున్నారు. బ్యాంక్ కేసులు ద్వారా 5,95,169/- రూపాయలు అమౌంట్ రికవరీ చేయబడినట్లు తెలిపారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, పలు మండలాల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ పట్టణంలో గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్.వార్డ్ నెంబర్లకు సన్మానం



**బాన్సువాడ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస గార్డెన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన బిజెపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో గెలుపొందిన సర్పంచ్.ఉప సర్పంచ్.వార్డ్ నెంబర్లకు సన్మాన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు ముఖ్యఅతిథిగా విక్రం రెడ్డి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇంచార్జ్ ఎండల లక్ష్మీనారాయణతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, సర్పంచ్ ఎన్నికల్లో భాజపా పార్టీ తరఫున పోటీలో నిలబడమే గొప్ప విషయమైతే, గ్రామాల్లో సర్పంచ్లుగా ఉప సర్పంచ్ గా బిజెపి కార్యకర్తలు గెలుపొందడం ఎంతో గర్వకారణ మన్నారు. గెలుపొందిన 7 సర్పంచులకు 6 ఉప సర్పంచ్లకు 29వార్డ్ మెంబర్లకు సన్మానించడం జరిగింది. సర్పంచ్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో రానున్న ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించడానికి ఇప్పటినుండి క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లి ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూశారని వారి మోసపూరిత హామీలకు ప్రజలు మోసపోయారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు వెళ్లి పార్టీని బలోపేతం చేసి భాజపా జెండా ఎగరవేయడం లక్ష్యంగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు చీదర సాయిలు,జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి,మజ్జిగ శ్రీనివాస్, హనుమాన్లు యాదవ్ రమేష్,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ లక్ష్మీనారాయణ, మక్కన్న, సాయిలు, చిరంజీవి, ఉమేష్ మహేష్,పొతంగల్ సర్పంచ్ హనుమాన్లు (బజరంగ్),నెమ్లి సర్పంచ్ రామ్ గోపాల్ రెడ్డి.ఉప సర్పంచులు, వార్డ్ నెంబర్లు,బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విహెచ్పి రామాయణం పోటీలో సూర్య సక్సెస్ హై స్కూల్ రిషికి మెమెంటో

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 21:** ఖమ్మంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రామాయణం పోటీలలో సూర్య సక్సెస్ హై స్కూల్ నాలుగో తరగతి విద్యార్థి రిషి మేమేంటోను అందుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నాగేశ్వరరావు డైరెక్టర్ కళ్యాణి విద్యార్థిని అభినందించారు. వారి చేతుల మీదగా మెమొంటో ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



# మునుగోడు నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం

- గ్రామాభివృద్ధికి సర్పంచే చుక్కాని లాంటివారు...
- అందర్నీ కలుపుకుంటూ సర్పంచి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి...
- పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి అండగా ఉండాలి...
- అర్హులైన ప్రతి ఒక్కరికి గ్రామ సర్పంచులు సంక్షేమ ఫలాలు అందించాలి..
- అన్ని గ్రామాలకు నా సహాయ సహకారాలు అందిస్తా...
- నూతన సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం....
- మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్.డిసెంబర్ 21. క్రైమ్ మిర్రర్ :** గ్రామాల అభివృద్ధికి గ్రామ సర్పంచులే చుక్కాని లాంటి వారిని, గ్రామ సర్పంచులు పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి అండగా ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడత, మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు, వార్డ్ మెంబర్లను మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా పరిధిలోని మునుగోడు, ఘట్టుప్పల్, చండూరు, నాంపల్లి, మర్రిగూడ, నారాయణపూర్,చౌటుప్పల్ మండలాల నూతన సర్పంచులు, వార్డు మెంబర్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... సర్పంచి పదవి అనేది గ్రామానికి చుక్కాని లాంటిదని తెలిపారు. తన పర బేధాలు లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ గ్రామ అభివృద్ధికి గెలిచిన సర్పంచులు, వార్డ్ మెంబర్లు తోడ్పడాలని సూచించారు. ఎన్నికల వరకే పార్టీలు అని ఎన్నికల్లో గెలిచిన తర్వాత పార్టీలకతీతంగా నిరుపేదలకు అండగా నిలవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు.గ్రామ ప్రథమ పౌరుడిగా, పౌరురాలిగా ప్రతి ఒక్కరికి కష్టసుఖాలలో అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులకు తన వంతు సహాయ సహకారాన్ని అందిస్తానన్నారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికలలో తమ సత్తా చాటుతామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. రానున్న మూడు సంవత్సరాల్లో నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. త్వరలో నూతన సంవత్సరంలో నూతన సర్పంచులు, గ్రామ సెక్రటరీలు, సంబంధిత జిల్లా, మండల అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి సమస్యలను గుర్తించి మునుగోడు నియోజకవర్గమును అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల ముఖ్య నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లు మునుగోడు లోని క్యాంపు కార్యాలయానికి చేరుకోవడంతో క్యాంపు కార్యాలయం అంతా కోలహలంగా మారింది. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ముఖ్య నాయకులు,నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు,ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తలు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## హైడ్రా కమిషనర్ రంగనాథ్ సెక్యూరిటీ ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణ చైతన్య ఆత్మహత్యాయత్నం



**హయత్నగర్ డిసెంబర్ 21,(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** హైడ్రా కమిషనర్ రంగనాథ్ దగ్గర పనిచేస్తున్న సెక్యూరిటీ ఏఆర్ కానిస్టేబుల్ తన సర్వీస్ పిస్టల్ తో ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ నాగరాజుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మునగనూర్ సాయి సూర్య నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3 లో నివాసం ఉంటున్న ముత్యాల పాయటి కృష్ణ చైతన్య హైడ్రా కమిషనర్ రంగనాథ్ దగ్గర సిఎస్ డబ్ల్యూ కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ఆదివారం ఉదయం సర్వీస్ రివాల్వర్ తో ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. వెంటనే కుటుంబ సభ్యుల అప్రమత్తమై అతన్ని కామినేని హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతను పరిస్థితి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారని సిఐ తెలిపారు. ఈ ఆత్మహత్యాయత్నం కు సంబంధించిన కారణాలు తెలియ రాలేదని ఆయన తెలిపారు. అప్పుల కారణంగా కానీ మరి ఏదైనా కారణాల వల్ల గాని ఆత్మహత్యాయత్నం కు ప్రయత్నించవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఖచ్చితమైన కారణం కోసం దర్యాప్తు చేస్తున్నామని సిఐ నాగరాజు గౌడ్ తెలిపారు.

## గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లకు హార్థిక శుభాకాంక్షలు

**పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత**



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 21(క్రైమ్ మిర్రర్) :** గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేయబోతున్న సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నూతన పాలకవర్గానికి కృతజ్ఞత తెలిపారు.



## తుమ్మలపల్లిలో అదరహో అనిపిస్తున్న ఆర్యన్

**మ్యానిఫెస్టోతో మన్ననలు పొందుతున్న యువనేత**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మండలం తుమ్మలపల్లిలో మూడో వార్డు సభ్యుడిగా ఇండిపెండెంట్‌గా పోటీ చేసి మంచి మెజారిటీతో గెలుపొంది అదరహో అనిపిస్తున్నాడు సల్వాది ఆర్యన్. ఆయన రోజువారి కూలి కుటుంబంలో జన్మించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏంఏ ఇంగ్లీష్, అలాగే తెలుగు విశ్వవిద్యాలయంలో ఫిలిం డైరెక్షన్‌ని పూర్తి చేసుకొని సినిమా రంగంలో కో డైరెక్టర్ స్థాయికి వచ్చాడు. స్వగ్రామం వచ్చిన ప్రతిసారి గ్రామ అభివృద్ధి గురించి ఆలోచిస్తూ గ్రామాభివృద్ధిలో తాను ఓ భాగస్వామి అవ్వాలని వార్డు సభ్యుడిగా పోటి చేసి గెలుపొందాడు. వార్డు ప్రజలకు తాను గెలిస్తే ఏమి చేస్తానో ప్రచారంలో స్పష్టత ఇచ్చాడు. సొంతంగా మ్యానిఫెస్టోను విడుదల చేశాడు. హెల్త్ క్యాంపులు పెట్టించటం, ఇతర సేవా కార్యక్రమాలు చేస్తానంటు మ్యానిఫెస్టోలో పేర్కొన్నాడు. ప్రచారం చేస్తూ మ్యానిఫెస్టోను వివరించటం చూసి ఓటర్లు స్వాగతించారు. పార్టీ అనేది ఏది చూడకుండా వ్యక్తిని చూసి గెలుపొందించారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగానే అపుడే పనులు ప్రారంభించాడు. శనివారం నాడు వార్డులోని మహిళలకు చలిదుస్తుల పంపిణీని కూడా చేపట్టాడు. తాను చెప్పిన విధంగా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొంటు గ్రామ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానంటున్నాడు ఆర్యన్. ప్రజలకు మంచి చేయటానికి వచ్చేవారిని ప్రజలు ఎపుడు స్వాగతిస్తారని ఆర్యన్‌లాంటి వారి విజయాన్ని చూస్తే అర్థమవుతుందని పలువురు అభిప్రాయపడుతూ అతన్ని అభినందిస్తున్నారు.

## నేడు ప్రమాణ స్వీకరం చేయనున్న గట్టుప్పల సర్పంచి

**ముచ్చటగా ఇది మూడో సారి అభివృద్ధే ధ్యేయం అంటున్న నామని జగన్నాథం**



**గట్టుప్పల,క్రైమ్ మిర్రర్:** గట్టుప్పల సర్పంచిగా నామని జగన్నాథం మంచి మెజారిటితో గెలుపొందారు. ఆయన సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఓ ప్రజాప్రతినిధిగా మూడోసారి గెలవటం మాములు విషయం కాదని అంతా అభిప్రాయ పడుతున్నారు. అలాంటిది గట్టుప్పల సర్పంచిగా నామని జగన్నాథం ముచ్చటగా మూడోసారి ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఎంత మంచిగా పాలించిని ప్రజాప్రతినిధులైన సరై మూడోసారి గెలుపొందటంలో తడపడ్డారు కాని మూడో సారి ఈయన మంచి మెజారిటీతో గెలుపొందారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో గట్టుప్పలను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అంటున్నారు. ఇప్పటికై తన దృష్టిలో చాలా సమస్యలు ఉన్నాయని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వాటిని నెరవేర్చి తీరుతానని అంటున్నారు. స్థానికంగా ఉంటు ప్రజలకు అందుబాటులో ఉంటువారి కష్టసుఖాల్లో భాగస్వామి అవుతానని అంటున్నారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకాకుండా పనిచేస్తానని అంటున్నారు. ప్రమాణస్వీకారం చేస్తున్న నామని జగన్నాథానికి పలువురు అభినందనలు తెలిపారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మీగూడలోని శ్రీ మల్లికార్జుననగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పాలకవర్గ సభ్యులు ఆదివారం సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను అధ్యక్షులు అడికే మహేందర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహేందర్‌సింగ్, ఠాగూర్, జ్ఞానేశ్వర్, సోమ శేఖర్, అడికే భరత్‌కుమార్, కిషన్‌సింగ్, ఆంజనేయులు, శ్రీనివాస్, అంబదాస్‌రెడ్డి, రామకృష్ణ, అడికే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును విస్తరించి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** రోడ్డును విస్తరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ఆరాంఘర్ చౌరస్తా మెహదీపట్నం వెళ్లే దారిలో పిస్తా హౌస్ ముందు రోడ్డుపండ్లు కొనసాగుతున్నాయి. అయితే పిస్తా హౌస్ వద్ద పుత్ ఆక్రమించిన కట్టడాలను తొలగించి మరింత రోడ్డు విస్తరిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. పిస్తా హౌస్ వద్ద నిత్యం టాపిక్ సమస్య ఏర్పడుతున్నందున రోడ్డు విస్తరణ చేస్తే ఈ సమస్య దూరం అవుతుందని ప్రజలు భావిస్తున్నారు. జిహెచ్‌ఎంసి టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో పాటు ఆర్ అండ్ బి అధికారులు కోఆర్డినేషన్తో ఈ చౌరస్తాను విస్తరిస్తే వాహనదారులు పాదయాచారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు కోరుతున్నారు.




## కాంగ్రెస్ పార్టీలో గెలిచిన నూతన సర్పంచ్ మరియు వార్డ్ నెంబర్లకు శుభాకాంక్షలు

**తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కొమ్మూరి నరేష్**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** నేలకొండపల్లి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచి అభ్యర్థులుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నేలకొండపల్లి మండల వివిధ గ్రామాల సర్పంచ్ లకు %ఉ% వైస్ సర్పంచ్ లకీ మరియు వార్డు మొంబర్లకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొమ్మూరి నరేష్ మీ గ్రామంలో అభివృద్ధికి %జవీ% రేవంత్ గారు %ఉ% మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి సహకారంతో మీ ప్రాంతం అభివృద్ధి నిత్యం కృషి చేయాలని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మీ గ్రామం ప్రజలకు సహయ సహకారాలు అందిస్తు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించి అభివృద్ధి కీ బాటలు వేస్తు ఆదర్శ గ్రామలగా తీర్చిదిద్దాలని మన మంత్రి శ్రీపొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆశీస్సులతో మునుముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నము

## గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి హార్థిక శుభాకాంక్షలు

**-కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్**



**చౌటుప్పల్. డిసెంబరు 21. క్రైమ్ మిర్రర్:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో విజయం సాధించి నేడు ప్రమాణస్వీకారం చేయుచున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు, ఉప సర్పంచ్లకు, వార్డు మెంబర్లకు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధికి సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. అలాగే గ్రామాలలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా డ్రైనేజీ, త్రాగునీరు, వీధిదీపాలు, రోడ్ల వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాలను శరవేగంగా అభివృద్ధి చేసి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు . గ్రామపంచాయతీ సర్పంచులు ఇతర నాయకులతో కలిసి ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని,గ్రామ అభివృద్ధికి అందరినీ కలుపుకొని పోవాలని నూతన పాలకవర్గాలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాలలోని సర్పంచులు సంక్షేమ ఫలాలను ప్రతి పేదవారికి అందేలా చూడాలని తెలిపారు. గ్రామాలే పట్టణాలకు పట్టుకొమ్మలని అటువంటి గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం బాధ్యతగా గుర్తించాలని తెలిపారు.

## మున్సిపల్ ఆఫీసర్లా... లేక సెక్యూరిటీ ఆఫీసర్లా...?

**మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు**

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ పరిధిలోని నిక్నాంపూర్, అలకాపూర్ టౌన్ షిప్ చుట్టుప్రక్కల నివసించే స్థానిక ప్రజలు తీవ్ర దోమల బెడదపై గడచిన కొద్ది సంవత్సరములుగా పలుమార్లు మునిసిపల్ అధికారులకు, అప్పటి ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేసినను చెవిటోడి ముందు శంఖం ఊదిన చందాన సంబంధిత అధికారులు కానీ నాయకులు కానీ ఉలుకక పలుకక నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం ప్రజలు గమనించి నారని భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, బొడ్డు శ్రీధర్, మొహమ్మద్ ఆరిఫ్, భాను చందర్, మాల్యాద్రి నాయుడులు దుయ్యబట్టారు. ప్రస్తుత తరుణములో ప్రజల సహకారముతో తీవ్ర నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఏనాడు అధికారికంగా ఆ ప్రాంత ప్రజలను దోమల సమస్యపై పలకరించని నాయకులు ఎన్నికలు సమీపిస్తున్నవని పనికట్టుకుని మరీ దోమలకు నిలయమైన పెద్ద చెరువు ప్రాంతానికి రావడం అందుకు సెక్యూరిటీగా జిహెచ్ఎంసి మణికొండ సర్కిల్ మునిసిపల్ అధికారులు రావడం సిగ్గు చేటని అన్నారు. వాస్తవానికి ఐదు సంవత్సరాలకు పూర్వం ఏర్పడిన మణికొండ మున్సిపల్ కౌన్సిల్ లో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని కనీస ఆలోచన తలపెట్టకుండా, విషయమై కౌన్సెల్ లో చర్చకు కూడా తీసుకురాని పెద్ద మనుషులు ప్రస్తుత ప్రజలు ఆగ్రహించు కొంటూ తమ నిరసన కార్యక్రమాలు తలపెట్టిన కారణముగా ప్రజల నిరసన నుంచి దృష్టి మరల్చేందుకు కంటి తుడుపు చర్యగా అధికారంలో ఉండగా ఏనాడు మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, దోమల బెడద గురించి చర్చించని నాయకులు ప్రజల్ని ఉద్ధరిస్తామనే తీరున నిక్నాంపూర్ పెద్ద చెరువు పరిసర ప్రాంతాలలో పర్యటించడం ప్రజలను మభ్య పెట్టడం తప్ప మరొకటి కానే కాదు అన్నారు. ఇప్పటికే మున్సిపల్ శాఖ పని తీరుపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్త పరిస్తున్నారని అన్నారు. ఏ రకమైన అధికారిక హోదా లేని మాజీ ప్రజా ప్రతినిధులకు కొమ్ము కాయకుండా వారి అడుగులకు మడుగులు ఒత్తకుండా ప్రభుత్వ అధికారులు సెక్యూరిటీ ఆఫీసర్ల మాదిరి ప్రవర్తించ కుండా ప్రజా అవసరాలను గుర్తించి అధికారులు కళ్ళు తెరిస్తే మంచిదనీ హితవు పలుకుతూ లేనియెడల పరిస్థితి బెడిసికొట్టి, స్థానిక ప్రజలు మూకుమ్మడిగా మణికొండ మున్సిపల్ సర్కిల్ కార్యాలయమును ముట్టడించక ముందే జాగ్రత్త పడమని అధికారులను హెచ్చరిస్తున్నామన్నారు.



# ఈ బిజి గ్రూప్ టాలీవుడ్ ప్రో లీగ్ (టి పి ఎల్) ప్రారంభం..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** తెలుగు సినిమా పరిశ్రమ తరపున ప్రముఖ నిర్మాత దిల్ రాజు ల్యాండ్‌మార్క్ క్రికెట్ లీగ్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి లెజెండరీ క్రికెటర్లు కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్ మరియు సురేష్ రైనా హాజరయ్యారు. జట్ల, ఫ్రాంచైజ్ ఆధారిత లీగ్‌గా ప్రణాళిక చేయబడింది, ఏటా రెండు సీజన్‌లతో ప్రముఖులు ఆటగాళ్లుగా, ప్రముఖ నిర్మాతలు జట్టు యజమానులుగా లీగ్‌లో కొంత భాగం తెలుగు సినిమా పరిశ్రమ కోసం సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి నిధులుసమ కూరుస్తుంది. హైదరాబాద్, 21 డిసెంబర్ 2025 వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ సమ్మేళనం అయిన ఈ బి జి గ్రూప్, ఆదివారం రోజు తెలుగు చలనచిత్ర పరిశ్రమ కోసం ప్రత్యేకంగా రూపొందిం చబడిన ప్రీమియం క్రికెట్ మరియు వినోద లీగ్ అయిన టాలీవుడ్ ప్రో లీగ్ ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ లీగ్‌ను హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో ప్రముఖ చిత్ర నిర్మాత దిల్ రాజు లాంఛనంగా ఆవిష్కరించారు, ఆయన టాలీవుడ్ ప్రోలీగ్ గౌరవ ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్మాణాత్మకమైన మరియు వృత్తిపరంగా నిర్వహించబడే లీగ్ ఫార్మాట్‌లో సినిమా మరియు క్రికెట్‌ను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. దిగ్గజ భారత క్రికెటర్లు కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్ , సురేష్ రైనా, హీరోయిన్ రాశి ఖన్నా, సోను సుథ్, మ్యూజిక్ డైరెక్టర్ థమన్, కూడా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగాహాజరయ్యారు, ఈ చొరవకు తమ మద్దతును అందించారు. ఈ వేడుకలో సినీ ప్రముఖులు డినో మోరియా, ఆశిష్ విద్యార్థి , మురళీశర్మ, ,పాల్గొన్నారు.టాలీవుడ్ ప్రో లీగ్ ఆరు జట్లతో కూడిన ఫ్రాంచైజ్ ఆధారిత లీగ్‌గా ప్రణాళిక చేయబడింది, ఇది సంవత్సరానికి రెండు సీజన్‌లతో పోటీ క్రికెట్‌ను అభిమానుల మండలాలు, సంగీతం, కమ్యూనిటీ నిశ్చితార్థం మరియు అధిక నాణ్యత డిజిటల్ కంటెంట్‌తో కలుపుతుంది. సెలబ్రిటీలను ఆటగాళ్లుగా మరియు ప్రముఖ నిర్మాతలను జట్టు యజమానులుగా కలిగి ఉన్న టి పి ఎల్ బలమైన జాతీయ దృశ్యమానతతో మార్క్యూ స్పోర్ట్స్ఎంటర్‌టైన్‌మెంట్ ఆస్తిగా పరిణామం చెందాలని ఊహించబడింది. దాని సామాజిక నిబద్ధతను బలోపేతం చేస్తూ, లీగ్ ఆదాయంలో కొంత భాగాన్ని చలనచిత్ర సోదరుల సంక్షేమ కార్యక్రమాలకుమళ్ళించబడుతుంది. టాలీవుడ్ ప్రోలీగ్ ఛైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ టి పి ఎల్ అనేది మన పరిశ్రమను ఒక ఉమ్మడి వేదికపైకి తీసుకువచ్చే ఒక అర్థవంతమైన చొరవ. ఇది సినిమాకు ప్రతి సహకారిని జరుపుకుంటుంది, తెలుగు సినిమా సోదరభావంలో గర్వం ఐక్యతను సృష్టిస్తుంది. క్రీడ, సంస్కృతి మరియు ఉద్దేశ్యాన్ని మిళితం చేసే లీగ్‌తో అనుబంధం కలిగి ఉండటం నాకు గౌరవంగా ఉంది అని బలమైన పాలన, వృత్తి నైపుణ్యం, సమగ్రతతో రూపొందించబడిన టాలీవుడ్ ప్రో లీగ్, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న క్రీడా-వినోద పర్యావరణ వ్యవస్థలో కొత్త బెంచ్‌మార్క్‌ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది, ఇక్కడ సినిమా క్రికెట్‌ను కలుస్తుంది. టాలీవుడ్ ప్రోలీగ్ గురించి టాలీవుడ్ ప్రోలీగ్ అనేది క్రీడ, సంస్కృతి, సమాజం ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమను ఏకం చేయడానికి ఉద్దేశించిన ప్రీమియం క్రికెట్ లీగ్. ఐక్యత, గౌరవం, దీర్ఘకాలిక దృక్పథం సూత్రాలపై నిర్మించబడిన టి పి ఎల్, అధిక శక్తితో కూడిన, వృత్తిపరంగా నిర్వహించబడే అభిమానుల అనుభవాన్ని అందిస్తూ సినిమా యొక్క ప్రతి క్రాఫ్ట్‌ను జరుపుకుంటుంది అని ఈ మ్యాచ్ ఉప్పల్ స్టేడియంలో జరగనుందని టి పి ఎల్ ప్రోలీగ్ ఫౌండర్ వంశీ తెలిపారు.



## బోడుప్పల్ విల్లో ఓక్స్ మాంటిస్సోరి గ్లోబల్ స్కూల్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, డిసెంబర్ 21 (క్రైమ్ మిర్రర్):** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ లో విల్లో ఓక్స్ మాంటెస్సోరి గ్లోబల్ స్కూల్ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేడిపల్లి సీఐ ఆర్. గోవింద్ రెడ్డి, నిర్మల్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మనోజ్ కుమార్, డా.శశిధర్ కుమార్, రంజిత్ కుమార్ లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో పిల్లలకు చదువుతో పాటు మానవ సంబంధాలు, సమాజంలో జరుగుతున్న విషయాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. అనునిత్యం మొబైల్ ఫోన్ల వాడకం వల్ల పిల్లల సహజ తెలివితేటలు కోల్పోతున్నారనీ తల్లిదండ్రులు తమ పిల్లలను అనునిత్యం పర్యవేక్షించాలని అన్నారు. పిల్లలకు చదువుతో పాటు సాంస్కృతిక అంశాలు , క్రీడలు , ఆత్మరక్షణ కు సంబంధించిన విషయాలను నేర్పించడం పట్ల విల్లో ఓక్స్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనంతరం స్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక , ఆత్మరక్షణ ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. పలు విభాగాలలో ఉత్తమ ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విల్లో ఓక్స్ స్కూల్ డైరెక్టర్ ఏవి. ప్రవలిక, ఏవి, నవీన్ కుమార్, ప్రిన్సిపాల్ మౌనిక శర్మ తదితరులు పాల్గొన్నారు .

## తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, డిసెంబర్ 21(క్రైమ్ మిర్రర్) :** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మాధవరం కాలనీలో ఆర్.ఎన్.సి హాస్పిటల్ సౌజన్యంతో, తేళ్ల హరికృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా తేళ్ల హరికృష్ణ మాట్లాడుతూ.. రోజువారి జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిని నివారించేందుకు తమ వంతు కృషిగా తెల్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్ మిత్ర మండలి గత ఆరు నెలలుగా హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ కాలనీ డివిజన్లో పలుచోట్ల బ్లడ్ డొనేషన్, హై టెస్టింగ్ క్యాంప్, హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది నాలుగో క్యాంప్ నిర్వహిస్తున్న వైద్య శిబిరమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, జీఆర్‌బీఎస్, సీబీపీ, ఈసీజీ పరీక్షలతో పాటు డాక్టర్ కన్సల్టేషన్ మరియు ఉచిత మందులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందికి పైగా కాలనీవాసులు పాల్గొని వైద్య సేవలను ఉపయోగించుకున్నారని తెలియజేశారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తు విజ్ఞానవంతులుగా ఎదగాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులు అన్ని రంగాలలో పాల్గొన్నప్పుడే విజ్ఞాన వంతులుగా ఎదుగుతారని శ్రీ మేధా జూనియర్ కళాశాల డైరెక్టర్ నాగ అయ్యన్నబాబు, ప్రిన్సిపల్ ఎస్.సుజాతలు అన్నారు. అత్తాపూర్‌లోని శ్రీ మేధా కళాశాలలో ఆదివారం టాలెంట్ హంట్ పరీక్ష నిర్వహించారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఫ్రీ కోచింగ్ ఇవ్వడంతో పాటు 4%-%15వ ర్యాంకుల్లో నిలిచిన వారికి 50 శాతం ఫీ రాయితీ ఇస్తున్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని టాలెంట్ హంట్ టెస్టును రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తాము అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. చదువుకుంటనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. చదువుతో పాటు క్రీడలకు సైతం తగిన సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేలా తాము ఈ టాలెంట్ హంట్ టెస్టులను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని పరీక్షలు రాయడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చాలనుకోవడం అవివేకం



మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు జితేందర్ మెరుగు



గండిపేట(క్రైం మిర్రర్): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు జితేందర్ మెరుగు అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని అజీజ్‌నగర్ చౌరస్తాలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ, సీడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు భీమ్‌భరత్, జగదీశ్వర్‌గౌడ్, కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ , కార్పొరేషన్ చైర్మన్లు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జైపాల్, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, టిపిసిసి ఉపాధ్యక్షులు వేణు గౌడ్, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ కుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి హాజరయ్యారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం తరపున మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు జితేందర్ మెరుగు, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, నాయకులు షేక్ హాజీ, మహేష్‌లు పాల్గొన్నారు. యూపీఏ ప్రభుత్వం హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు,యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ గారి సంకల్పంతో గ్రామీణ పేదలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు గణనీయంగా తగ్గాయని, నిరుపేద కుటుంబాలకు జీవనాధారం కలిగిందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే గ్రామీణ భారతానికే అవమానమని, ఇది గ్రామీణ ఉపాధి హక్కును నిర్వీర్యం చేసే కుట్రగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలానగర్ శోభన సెంటర్‌లో ఫుటోవర్ బ్రిడ్జ్ నిర్మించాలి

**భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి వై ఎఫ్ ఐ) డిమాండ్**



**బాలానగర్, డిసెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని శోభన సెంటర్ ప్రాంతంలో పాదచారులకు రోడ్డు దాటేందుకు వీలుగా ఫుటోవర్ బ్రిడ్జిని నిర్మించాలని ఆదివారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మన్నే ప్రశాంత్, శ్రీనివాస్ నాయకులు చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలానగర్ శోభన సెంటర్ ప్రాంతంలో రోడ్డు దాటే క్రమంలో ప్రజలకు ప్రమాదకర కేంద్రంగా మారిందని, ప్రతి రోజు వందల మంది పాదాచారులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రాణాలను చేతిలో పెట్టుకుని రహదారి దాటాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. బాలానగర్, ఫతేనగర్ రెండు డివిజన్ల మధ్య నుంచి వెళ్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని దాటేందుకు బాటసారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించిన క్రమంలోనే ఫ్లైఓవర్ కిందికి దిగే చోట శోభన బస్టాప్ ముందు మితిమీరిన వేగంతో దిగుతున్న వాహనాలు ఢీకొని రోడ్డు దాటుతున్న వారు మృత్యువాత పడుతుండటంతో ఫ్లైఓవర్ బ్రిడ్జి డివైడర్ పై గ్రిల్స్ ను ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డు దాటే వారికి మరింత ఇబ్బంది ఏర్పాడింది. దీంతో గ్రిల్స్ ఎక్కి రోడ్డు దాటేందుకు మహిళలు, వృద్ధులు బాటసారులు సర్కస్ ఫీట్లు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఫ్లై ఓవర్ వద్ద రోడ్డు దాటాలంటే జంకుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో స్థానికులు ప్రమాదాల బారిన పడ్డి కొందరు గాయాల పాలవగా ఒక మరికొందరు మృత్యువాత పడ్డారు. శోభన సెంటర్ లో రోడ్డు దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానికులు ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీ అధికారులను కోరుతున్నారు. ఇప్పటికే డీవై ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పర్యాయాలు జీహెచ్ఎంసీ అధికారికలుకు, ప్రజా ప్రతినిధులకు సమస్యను విన్నమించినా ఫలితంలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానికులను, వామ పక్షాలను ఏకం చేసి జీహెచ్ఎంసీ కార్యాల యాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ధర్మ సమాజ్ పార్టీ కాంటెస్టడ్ ఎమ్మెల్యే నర్సింగ్, బాలానగర్ మండల బాధ్యుడు రవీందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శోభన సెంటర్లో ఫుటోవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనుమతి లభించినప్పటికీ నిర్మాణం చేపట్టక పోవటం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ప్రమాదాలు జరగకముందే ఫుటోవర్ బ్రిడ్జి నిర్మించాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగన్, పి శంకర్, సువర్ణ, స్థానికులు పాల్గొన్నారు.

## నేటి యువతకు కోసం ఇండియా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం అభినందనీయం

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యువతలో నైపుణ్యాలను పెంచి వారి స్థాయికి తగ్గట్టుగా ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అల్లంశెట్టి పాపారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ ఎస్ డి రోడ్డు లో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ ఇన్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ కార్యక్రమానికి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ చదువుకున్న ప్రతి యువత ఏదో ఒక వృత్తి నైపుణ్యాన్ని సాధించి జీవితంలో స్థిరపడేలాగా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది అన్నారు. దీనికోసం రేవంత్ రెడ్డి సర్కార్ 54 ఎకరాల్లో రూ. 100 కోట్లు కేటాయించి స్కిల్ యూనివర్సిటీ ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ యూనివర్సిటీకి చైర్మన్గ ఆనంద మహీంద్రా వ్యవహరించడం శుభ పరిణామం అన్నారు. ట్రస్ట్ తరఫున పలువురు విద్యార్థులకు మెడికల్ రంగంలో శిక్షణ ఇచ్చి వారు జీవితంలో స్వయం సమృద్ధిని సాధించేలా చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులను రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ అల్లంశెట్టి కేశవరావు, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కాలువలో పడి వ్యక్తి మృతి

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, డిసెంబర్ 21:** మిర్యాలగూడ మండలం జంకుతండా దుర్గానగర్‌కు చెందిన అన్నేపురి జానయ్య (58) వజీరాబాద్ మేజర్ కాల్వలో పడి మృతిచెందినట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు. ఈ నెల 14న మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన జానయ్య తిరిగి రాకపోవడంతో అతని భార్య లక్ష్మమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. జానయ్య కూతుళ్లు నల్గొండలో ఉంటుండటంతో, వారి వద్దకు వెళ్లి ఉంటాడని కుటుంబ సభ్యులు భావించారని చెప్పారు. శనివారం కూతుళ్ల వద్దకు జానయ్య వెళ్లలేదని తెలిసిన అనంతరం, కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన మడపు రమణ అనే బట్టలు ఉతికే మహిళ ఇచ్చిన సమాచారం మేరకు, జానయ్య వజీరాబాద్ మేజర్ కాల్వలో పడి ఉన్నాడని గుర్తించారు. ఆదివారం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, కాలువలో పడి జానయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు. అతని మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు దరఖాస్తు ఇవ్వడంతో, దాని మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.



# మోడీ బాబు రేవంత్ రెడ్డిల వ్యూహం

- హైదరాబాదు పై కుట్ర కేంద్ర పాలిత ప్రాంతంగా దేశ రెండో రాజధానిగా చేసేందుకు ప్రణాళిక
- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 20** ఏదోలాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో శనివారం కుక్క సత్యం అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారుల నాయకుడు బత్తుల సోమయ్య మాటా ్లడుతూ.. ఎన్నో దశాబ్దాల పాటు కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరాన్ని మనకు కాకుండా చేసే కుట్ర సంకేతాలు , కేంద్ర పాలిత ప్రాంతంగా , దేశ రెండో రాజధానిగా చేసేందుకు ఒక ప్రణాళిక , ఇందులో మోడీ, బాబు, రేవంత్ రెడ్డి ల వ్యూహం ఉన్నట్లు వినిపిస్తున్న వార్తలు ఆందోళనకరంగా ఉన్నాయని , ఎన్నో త్యాగాలు, బలిదానాలకు పాల్పడ్డ తెలంగాణ ప్రజలు అప్రపంతంగా ఉండాలని , వీటిని తిప్పి కొట్టేందుకు సన్నద్ధంగా ఉండాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య పేర్కొన్నారూ. ఇటీవల కాలంలో హైదరాబాద్ నగరంలో చోటు చేసుకుంటున్న అనేక సంఘటనలు వాటిపై వస్తున్న అనేక వార్తల విషయంపై ఆయన స్పందించారు. ప్రత్యేకంగా ఈ అంశంపై బత్తుల సోమయ్య తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా ప్రకటించారు. జి హెచ్ ఎం సి పరిధిని పరిధిని మరింత విస్తరింప చేసే ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఔటర్ రింగ్ రోడ్ లోపల బయట ఉన్న 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనానికి తెర లేపారని విమర్శించారు. ప్రస్తుతం 650 చదరపు కిలోమీటర్ల ఉన్న జిహెచ్ఎంసి ను ఈ 27 మున్సిపాలిటీలను కలుపుకొని 2000కు పైగా చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న 150 కార్పొరేటర్లకు 300 మంది కార్పొరేటర్ లను ఏర్పాటు చేయనున్నారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మలి దశ ఉద్యమం సాగుతున్న క్రమంలో శ్రీకృష్ణ కమిటీ అభిప్రాయ సేకరణ జరుపుతున్న సమయంలో.... హైదరాబాదు ప్రాంతాన్ని కేంద్ర పాలిత ప్రాంతం లేదా దేశ రెండో రాజధానిగా మార్చే కుట్రలు ఆనాడే మొదలయ్యాయని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాంతానికి గుండెకాయ వంటి హైదరాబాద్ మహానగరంపై ఆంధ్ర వలసవాదుల కుట్రలు ఇంకా సాగుతున్నాయి ... అనడానికి ఈ వార్తలు ఒక నిదర్శనంగా చెప్పవచ్చు అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావనపై తల్లిని చంపి బిడ్డను తీసిన చందంగా ఒకనాడు అభివర్ణించిన ప్రధాని మోడీ , దక్షిణాదిపై తన ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు ఈ కుట్రలో పాలు పంచుకున్నట్లు వార్తల ఆధారంగా గమనించవచ్చు అన్నారు. ఇప్పటికే అనేక హామీలను అమలు చేయకుండా కెసిఆర్ వలే నియంతృత్వంతో పరిపాలన చేస్తున్న రేవంత్ రెడ్డి ... అనేక గుళ్ళకు , గోపురాలకు వందల కోట్ల విరాళాలను ప్రకటిస్తున్న తీరు తన తన ఏబీవీపీ మూలాలను , మోడీ , బాబుల లోపాయి కారి ఒప్పందాలు..... అనేక వార్తల విశ్లేషణలు గమనిస్తే స్పష్టమవుతుందన్నారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలు, ఉదాహరణకు జిహెచ్ఎంసి విస్తరణ, బాలు విగ్రహం ఆవిష్కరణ, అంత ముందు మార్వాడీల గో బ్యాక్, ప్రస్తుతం కవిత తన కుటుంబం పై చేస్తున్న ఆరోపణలు ....వంటి చిన్న చిన్న విషయాలలో తెలంగాణ ఉద్యమకారులకు, ప్రజలకు కూడా తమ రహస్య ఏ జెండా పై దృష్టి సారించకుండా తమ తెలివితేటలను చూపిస్తున్నారని అన్నారు. ఈ కుట్రలను, కుతంత్రాలను తెలంగాణ సమాజం బట్టబయలు చేయడంతో పాటు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఒక పక్కా ప్రణాళికలో భాగంగానే ముందుగా హైదరాబాదు భౌగోళిక స్వరూపంతో పాటు వాతావరణాన్ని కూడా మార్చే ప్రక్రియను వేగ వంతంగా ప్రారంభించారని ఆరోపించారు. సుమారు 300 కోట్లతో హైదరాబాదులో భారీ టన్నేల్ అక్వేరియం ను ప్రైవేట్ భాగస్వామ్యం లో మొత్తం 1,75,000 చదరపు అడుగుల విస్తీర్ణం తో నిర్మించే దీనిని వచ్చే ఏడాది అందుబాటులో తెచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నారన్నారు అదేవిధంగా రెండు లక్షల కోట్లతో హైదరాబాదు మహానగరం సుందరీకరణ పనులు ఇందులో భాగంగానే చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి డి పీ ఆర్ సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్న మైయినట్లు వార్తల సారాంశం... కాగా, ఫ్యూచర్ సిటీ నిర్మాణం అనుమానించాల్సిన అంశంగా పరిగణించాలని సూచిం చారు. ఇంతకు ఎందుకు ఇది? పారిశ్రామిక పెట్టుబడులను ఆహ్వానించేందుకు అనేది ఒక్క సమాధానం. ఇటీవల తెలంగాణ రైజింగ్ పేరుతో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అనేది ఫ్యూచర్ సిటీ సినిమాకు ట్రైలర్ వంటిదని అర్థమవుతుందన్నారు. హైడ్రా పేరుతో బడా బాబుల తో పాటు పేదవాళ్ల ఇళ్ళను కూడా కూల్చి, స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం .... ఫ్యూచర్ సిటీ పేరుతో శ్రీశైలంబి నాగార్జునసాగర్ హైవే ల మధ్య 30,000 వేల ఎకరాలలో నిర్మించడం అంటే.... ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెట్టుబడిదారులకు మాత్రమే వత్తాసు పలుకుతుందని చెప్పక తప్పడం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గతంలో హామీలు ఇచ్చిన ప్రజా సంక్షేమ పథకాల అమలును విస్మరించడం విచారకర మన్నారు. జిహెచ్ఎంసి పరిధి పెంచటం , పదవి విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందచేయక పోవటం, ఒక రకపూ వాతావరణం సృష్టించడమ్, దీనిపై ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసద్ స్పందించక పోవడం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావునిస్తోందని విమర్శించారు. కేంద్ర పాలిత ప్రాంతానికి అసదు , హైదరాబాద్ లేని తెలంగాణ కు రేవంత్ రెడ్డి లకు ముఖ్యమంత్రులుగా చే సే ఏదైనా రహస్య ఆలోచన ఏమైనా? డీలిమిటేషన్ పై మీటింగ్ దారుస్సలాం లో జరగటం పై కొందరు కార్పొరేటర్ నుంచి వస్తున్న విమర్శలు ....మోడీ, బాబు,రేవంత్ రెడ్డిల మధ్య, వీరికి వెన్నుదన్నుగా నిలిచే వెంకయ్య నాయుడు, అసద్ లు లేదా ఆ దేవుడే మన సందేహాలు తీర్చగలరని తెలిపారు. వీటిపై సీఎం రేవంత్ రెడ్డి , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంఐఎం అధినేత అసద్, బిజెపి నాయకులు జవాబులు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అనుమానాలు నిజమేనని భావించాల్సి ఉంటుందని తెలిపారు. ఇక్కడ ముఖ్యమైన విషయం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలతోపాటు హైదరాబాద్ నగరాన్ని రక్షించుకోవడంతో పాటు పరిరక్షించుకోవాల్సిన అవశ్యత ఎంతైనా ఉందని చెప్పారు. ముందుగా దీనిపై చర్చలు, సమావేశాలు అనంతరం నిర్ణయాలు , తీర్మానాలు ఆ తర్వాత ఉద్యమాలు , పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు పాలకుర్తి కృష్ణ, తునికిపాటి చారి, జంపాని అంజయ్య అంగడి బిక్షం, అంబాల రామారావు, బాలికొండ పాపయ్య, వల్లోజు వెంకన్న, కాలింగ్ గురవయ్య, వడిత్యా రాజేష్ నాయక్, వడ్డేబోయిన వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, నేలపట్ల వీరబాబు, రామ్మూర్తి నాయక్, బిక్షమా చారి, మంగి లాల్, కృష్ణమాచారి, సీతమ్మ, బోనగిరి నరసింహారావు, జయమ్మ, మేరే నాగయ్య, రామనాథం తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ మహిళ విశ్వజని మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన ప్రారంభం

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ సుందర్ గార్డెన్‌లో ఆదివారం డిజిటల్ మహిళ విశ్వజని మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. చేనేత, హస్తకళల ఉత్పత్తులు, ఆర్గానిక్ వస్తువులు, సేంద్రియ ఉత్పత్తులు, నిత్యవసర వస్తువుల ప్రదర్శను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అహ్మద్‌షాఖాన్, యాలాల నరేష్, కిరణ్‌కుమార్, ఇందిరారెడ్డి, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా డిడి కాలనీ నూతన కమిటీ ఎన్నిక



**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు సర్కిల్ డిడి కాలనీ నూతన కమిటీని 2026–27ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శశిధర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆమన్, సాయినాథ్(లల్లూ), జాయింట్ సెక్రటరీ సంతోష్‌రెడ్డి, ట్రెజరర్‌గా శివకుమార్, అడ్వైజర్ కమిటీ చైర్మన్‌గా జమాల్‌రెడ్డి, జీవీకే గోవర్ధన్‌సింగ్, రామచంద్రయ్య, రమణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రణీత్‌రెడ్డి, యూత్ వింగ్ అందరిని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ రెండు సంవత్సరాలు పని చేస్తుందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షులు సుదర్శన్, కాలనీ పెద్దలు, జాతీయ ఉత్తమ సేవా అవార్డు గ్రహిత యాస మల్లారెడ్డి, రాంరెడ్డి, పెంటయ్య, మాణిక్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, నర్సింహ్మారావు, అమరేందర్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య అవగాహనకు యువత పరుగు

**వరల్డ్ బాస్కెట్‌బాల్ డే సందర్భంగా మిర్యాలగూడలో 10 కిలోమీటర్ల రన్**

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, డిసెంబర్ 21:** ఆరోగ్యమే అసలైన సంపద అన్న నినాదాన్ని చేతల్లో చూపిస్తూ మిర్యాలగూడ పట్టణ యువత గత పదేళ్లుగా నిరంతరంగా ఫిట్‌నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. వరల్డ్ బాస్కెట్‌బాల్ డే సందర్భంగా ఆదివారం నార్కెట్పల్లి అద్దంకి బైపాస్ పై ఈదులగూడ జంక్షన్ నుండి కొండ్రపోలు వరకు యువకులు 10 కిలోమీటర్ల పరుగు నిర్వహించి ఆరోగ్య అవగాహనకు బలమైన సందేశం ఇచ్చారు. ప్రతిరోజూ కళాశాల మైదానంలో నిత్యం రన్నింగ్ చేసే యువత, ప్రతి సంవత్సరం ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఈ పది కిలోమీటర్ల పరుగు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా వ్యాయామ ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో యువకులు ముందుకు వస్తున్నారు. ఈ పరుగు కార్యక్రమాన్ని మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత వ్యాయామాన్ని అలవాటుగా మార్చుకుంటే అనేక రకాల వ్యాధుల నుంచి దూరంగా ఉండగలరని తెలిపారు. ఇలాంటి ఫిట్‌నెస్ కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన ప్రశంసించారు. పరుగులో పాల్గొన్న యువకులు మాట్లాడుతూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో నిత్య వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. యువతతో పాటు ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిరంతరంగా నిర్వహించబడుతూ, మిర్యాలగూడ యువత ఆరోగ్య స్పృహకు ప్రతీకగా నిలుస్తోంది.





## తుర్కయంజాల్ లో మహాచండియాగం

**తుర్కయంజాల్, డిసెంబర్ 21:** లోక కల్యాణం కోసమై , దేశ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో మెల్లూరి నవీన్ శర్మ నిర్వహణలో రాగన్నగూడ మెయిన్ రోడ్ సాగర్ హైవే నందు దాదాపుగా 8 ఎకరాల స్థలంలో “ మహారుద్ర సహిత సహస్రచండీ” మహాయాగాన్ని సంకల్పించింది...అందులో భాగంగా ఈరోజు పత్రిక ఆవిష్కరణను యాగస్థలంలో యాంజల శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా జరుపుకోవడం జరిగింది. ఈ యాగం జనవరి 28 నుండి ఫిబ్రవరి 1, 2026 వరకు ఏకోత్తర వృద్ధిగా , పంచాహ్నిక దీక్షా విధానంతో కొనసాగుతుంది. ప్రతి నిత్యం ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చండీ అనుష్టానములు, రుద్ర పారాయణాదులు, కల్యాణములు, విశేష వాహన సేవలు , అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి...ఈ కార్యక్రమాలన్నీ పుష్పగిరి శంకరాచార్య స్వామి వారి పర్యవేక్షణలో కొనసాగుతాయి. ఈ కార్యక్రమంలో మొద్దు లచ్చి రెడ్డి, రవీందర్ రెడ్డి, సమా సంజీవ్ రెడ్డి, కొత్తకుర్మ శివ కుమార్, ఎలిమినేటి నరసింహ రెడ్డి, కోషికే ఐలయ్య, కుంటా గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, దోసాడా జంగారెడ్డి, పన్నాల సురేందర్ రెడ్డి, గుత్తా మహేందర్ రెడ్డి, బాచిగాళ్ళ రమేష్, తుల్లా నరసింహ గౌడ్, చెరుకు రఘునాథ్, మధు సుధన్, ఎల్మటి జయేందర్ రెడ్డి, దోసాడ రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ అకాడామీలో ప్రపంచ రెండవ మెడిటేషన్ దినోత్సవం

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రపంచ రెండవ మెడిటేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకోని ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడామీలో ఉదయం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో శిక్షణార్థులకు ధ్యాన కార్మక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధి శ్రీనివాసన్ మాట్లాడుతూ ధ్యానం మనిషి శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడడమే కాకుండా ప్రపంచ శాంతి సాధనకు సమర్థవంతమైన మార్గామని తెలిపారు. ముఖ్యంగా పోలీస్ వృత్తిలో నిరంతర ఒత్తిడితో పని చేసే అధికారులు ధ్యానాన్ని నిత్యజీవితంలో భాగంగా చేసుకుంటే వృత్తిపరపంగా మరింత సమర్థ వంతంగా, సమతుల్యంగా విధులు నిర్వహిం చగలరని ఆయన పేర్కొన్నారు. అకాడమీ డైరెక్టర్ అభిలాషబిస్ట్ ఆహ్వానం మేరకు ట్రైనీ డీఎస్పీలకు ఈ ధ్యాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అవుట్ డోర్ అసిస్టెంట్ డైరెక్టర్లు భరత్, రమణ, ఇండోర్ డీఎస్పీలు ఆదారి శ్రీనివాసరావు, టి.శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్, ఫణి, క్వార్టర్ మాస్టర్ శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు. మొత్తం 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలు అకాడామీ పుట్‌బాల్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ ధ్యాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అకాడమీ తరపున ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు శ్రీనివాసన్, శ్రావణ్, శ్రవంతిలకు వారి సేవలను గుర్తించి మెమోంటోలు ప్రధాన చేశారు.





# మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యంగానే ఉన్నారు





**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్**

**గండిపేట్, (క్రైంమిర్రర్) :** మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యంగానే ఉన్నారని, క్రియాశీల రాజకీయాల్లో పాల్గొనడం ఖాయమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్ లో నిర్వహించిన కేసీఆర్ ప్రెస్ మీట్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 71 ఏళ్ల వయసులో ఏకధాటిగా మూడు గంటల పాటు నిలబడి ప్రసంగించగల నాయకుడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఆరోగ్యం గురించి టెన్షన్ పెట్టుకుని నీవు అనారోగ్యానికి గురికాకు రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. పిక్చర్ బహుత్ బాకీ హై రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలను పార్టీ నుండి బహిష్కరించి గవర్నర్‌కు పంపి వారి పదవులు తొలగించాలని కోరారు. తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముక్రం ఖాన్, దుర్గేష్, చిరంజీవి, సునీల్, రవీందర్ యాదవ్, రాజేష్ యాదవ్ పాల్గొన్నారు.



## కన్నాల, శాలపల్లి నందు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనముగా ఎన్నిక అయిన వార్డు సభ్యులకు మరియు ఉపసర్పంచ్, సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమ జరిగినది

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 22 న్యూస్ :** కన్నాల శాలపల్లి నందు పద్మశాలి కమ్యూనిటీ హాలు నందు పద్మశాలి సంఘం అధ్యక్షులు అరుకాల సతీష్ జనరల్ సెక్రటరీ భీమనపల్లి పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కన్నాల గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో గెలిచినా పద్మశాలి లకు చెందిన 5 వ వార్డు సభ్యురాలు శ్రీమతి సిరిపురం తులసమ్మ,6 వ వార్డు సభ్యుడు కూడికల సురేష్, 7 వ వార్డు సభ్యురాలు శ్రీమతి భీమనపల్లి మహేశ్వరి లను సన్మానిస్తూ అలాగే సర్పంచ్ %ఝశ్రీఝ% రామస్వామి, ఉపసర్పంచ్ చాంద్ పాషా లను కూడా సన్మానించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశాలి కులం నుండి ముగ్గురు వార్డు మెంబర్లుగా గెలవడం చాలా మంచి పరిణామ అని ఇప్పటి వరకు మన పద్మశాలీలు అన్ని రంగాలలో ఎదుగుతున్నారు కానీ ఒక్క రాజకీయం లోనే ఎదగడం లేదని ఇక్కడ ఎక్కువ మెజారిటీ ఉన్నవాళ్ళు పద్మశాలీలే అని ఇంకా ముందు ముందు రాజకీయాలలో కూడా రానించాలి అని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమం లో తాటిపాముల రమేష్, మల్లేశం,చింతకింది భాస్కర్, అంజయ్య, కనకయ్య ,ప్రసాద్ మరియు బూర్ల శంకర్, మల్లేశం, సిరిపురం చంద్రయ్యా, భీమనపల్లి భూమేష్, దాసరి రాయమల్లు, అనుమ సత్యనారాయణ, బుర్ల కనకయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి రోడ్డుప్రమాదం

**రిపోర్టర్ బండ సాయిశంకర్‌కు తీవ్ర గాయాలు.**

**మెడికవర్ ఆసుపత్రికి తరలింపు**



**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 22: న్యూస్ :** కమాన్‌పూర్ రిపోర్టర్ బండ సాయిశంకర్ గంట క్రితం రోడ్డుప్రమాదానికి గురయ్యారు. తన స్వగ్రామమైన జూలపల్లికి వెళ్తున్న క్రమంలో జరిగిన ఈ ప్రమాదంలో రెండు బైకులు ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో సాయిశంకర్‌కు తీవ్ర గాయాలు కాగా, ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు.కాలు, చెయ్యి కి తీవ్ర గాయపడగా సాయిశంకర్‌ను అత్యవసర చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత రావాల్సి ఉండగా, ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

## పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ మరియు వార్డ్ నెంబర్లు గా గెలుపొందిన టిడిపి అభ్యర్థులకు సన్మానం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** తెలుగుదేశం కార్యాలయం ఖమ్మం లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో గెలుపొందిన సర్పంచులు వార్డ్ నెంబర్లను ఉప సర్పంచ్ లను ఖమ్మం తెలుగుదేశం పార్టీ కార్యాలయమునకు ఆహ్వానించి సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారు మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లాలో సర్పంచులు వివిధ ప్రాంతాల్లో వార్డ్ నెంబర్లు ఉపసర్పంచులు గా గెల్చుకున్న అభ్యర్థులను ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎన్నికలలో నిలబడమని ఆదేశించకున్నా గాని సర్పంచ్ ఎన్నికల్లో నిలబడి 8 సర్పంచులు అధిక సంఖ్యలో వార్డ్ నెంబర్లు ఉప సర్పంచులు గెలుచుకొని తెలంగాణలో తెలుగుదేశం ఉనికి కాపాడుకోవడం జరిగింది అదేవిధంగా జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి మరియు మున్సిపల్ ఎన్నికల్లో కూడా నిలబడి అధిక సంఖ్యలో అభ్యర్థులు స్థానమును గెలుచుకోవాలని కోరినారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు బక్కని నరసింహులు హాజరై విజేతలకు శుభాకాంక్షలు తెలిపినారు అభ్యర్థులను సన్మానించినారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండ బాల కరుణాకర్ నేలకొండపల్లి నుంచి ఉపసర్పంచ్కి ఎన్నికైన మద్దినేని మహేష్ బుద్దారం నుంచి కొండలరావు గారు మొదలగున్న వారు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినారు



# పట్టణ ప్రజలను ఆకట్టుకున్న క్రిస్టమస్ మ్యూజికల్ ర్యాలీ






**కోదాడ డిసెంబర్ 22 క్రైమ్ మిర్రర్ :** కోదాడ వండర్ ఫుల్ ఫాస్టర్స్ కోదాడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ మ్యూజికల్ ర్యాలీ కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలోని స్థానిక సిసిరెడ్డి విద్యా నిలయం వద్ద ముఖ్య అతిథులుగా రెవరెండ్ ప్రకాష్ కలపాల కలపాల టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ప్రజా నాయకులు గడ్డం వెంకట సూర్య రెడ్డి లు పాల్గొని జెండా ఊపి క్రిస్టమస్ మ్యూజికల్ ర్యాలీని ప్రారంభించారు ప్రత్యేక వాహనంపై క్రైస్తవ కళాకారులు పాల్గొని దేవుని పాటలు పాడుతూ కోదాడ పురవీధులలో పెద్ద ర్యాలీని నిర్వహించారు క్రైస్తవులు కోలాట మహిళా కళాకారులు పాల్గొని పెద్ద ఎత్తున పాటలతో దేవుని స్తుతించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణంలో ఇంత పెద్ద మ్యూజికల్ ర్యాలీ నిర్వహించిన వండర్ ఫుల్ పాస్టర్స్ కోదాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు ఈ లోక పాపుల కొరకు మనుష్య కుమారుని రూపంలో జన్మించాడని పశువుల పాకలో మన కొరకు జన్మించి మన పాపాల కొరకు చనిపోయాడని మరల తిరిగి మూడవరోజు లేసి ఎన్నో అద్భుతాలు చేశాడని తెలిపారుదావీదు కోదాడ ప్రాంత క్రైస్తవుల క్రిస్టమస్ పండుగను భక్తిశ్రద్ధలతో సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలని క్రైస్తవలందరికీ ముందుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు కోదాడలో నిర్వహించిన ఈ క్రిస్టమస్ మ్యూజికల్ ర్యాలీ పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డా జె సుదర్శనం, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ డా కె జోసెఫ్, క్రైస్తవ జాతీయ నాయకులు బిషప్ సామ్యూల్, జిల్లా మీడియా కన్వీనర్ జె జె సామ్యూల్ సన్, పాస్టర్లు కె. శ్యామ్ సుందర్, పి. సైమన్, కొర్నెలి, దానియేలు, రాము జేకర్యా, సురేష్, జాబెజ్, హానొక్ పీటర్, జాషువా, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## తమ్మరలో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలులి

**కోదాడ డిసెంబర్ 22( క్రైమ్ మిర్రర్) :** కోదాడ పరిధిలోని తమ్మర బండ పాలెం లో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైయస్సార్ సిపి అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తమ్మర లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా అభిమాని నవీన్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ఏపీ సీఎం కావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మారపు నవీన్, షేక్ హైదర్, కన్నా శ్రీను, సమా రవీందర్ రెడ్డి, షేక్ జానీ, అలవాల గోవిందు, తమ్మారపు గోపి, దేవరపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ పోరిక బలరాం నాయకుని మర్యాదపూర్వక కలిసిన బయ్యారం, జగ్గు తండా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులు

**బయ్యారం :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం రెండో విడత గ్రామపంచాయతీ కి జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బయ్యారం జెగ్గుతండా సర్పంచులుగా ఎన్నికైన గూగులోతు శాంతి , బొల్లి జయంతి వెంకటకృష్ణ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ గెలిచిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య,మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ సెల్ గుగులోత్ కిషన్ నాయక్, జిల్లా కార్యదర్శి ములుకూరి వేరారెడ్డి, జెగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ, ఉపసర్పంచ్ గుంజ వీరాస్వామి,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,కాచనపల్లి కాంగ్రెస్ నాయకులు పస్తం రవి తదితరులు పాల్గొన్నారులి




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.